ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త



మంగళవారం 17, నవంబర్ 2026 | 16 పేజీలు



2లో...

నవంబర్ 19న కేంద్రమంత్రి
నితిన్ గడ్కరీ ఖమ్మంలో పర్యటన

పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి ■ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



సత్తుపల్లి మార్కెట్‌ని..
మోడల్ మార్కెట్‌గా అభివృద్ధి చేస్తా

వీడియో...

రైతుల సంక్షేమానికి పెద్దపీట...మంత్రి తుమ్మల
సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న మంత్రి

సత్తుపల్లి, నవంబర్16 ప్రభాతవార్త

సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీని మోడల్ మార్కెట్ గా అభివృద్ధి చేయటానికి కృషి చేస్తామని,

సమగ్ర అభివృద్ధి, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీలో రూ. 10.80 కోట్ల అంచనాతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి సోమవారం మంత్రి తుమ్మలశంకుస్థాపన చేశారు. అనంతరం చల్లగుల్ల నరసింహారావు నూతన ఏఎంసి చైర్మన్ గా నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,

గత 45 సంవత్సరాలుగా ప్రజల కష్టసుఖాల్లో,మంచిచెడుల్లో నిత్యం వెన్నంటి నిలబడి ప్రజలకోసం పనిచేశానని అన్నారు. ఏ రాజకీయ మార్పు వచ్చినా, ఏ పార్టీలో ఉన్నా ప్రజలు, నాయకులు తనను ఎప్పుడూ ఆదరించి ముందుకు నడిపించారని గుర్తుచేసుకున్నారు. ఎన్టీ రామారావు హయాంలో, అన్ని వర్గాలు, ఆరు మండలాలు కలిగిన ఉన్న సత్తుపల్లి నియోజకవర్గంలో తనకు అవకాశం దక్కడం అదృష్టమని తెలిపారు.

పెద్దబజార్ కేంద్రంగా బెల్లం
విక్రయాల దందా!

కొత్తగూడెం నుంచి జిల్లాలోని పలు ప్రాంతాలకు బెల్లం సరఫరా?

ఆంధ్రా నుంచి భారీగా బెల్లం అక్రమ రవాణా జరుగుతోందనే ఆరోపణలు

నాటుసారా తయారీకి బెల్లం వినియోగిస్తున్నారనే అనుమానాలు

బెల్లం వ్యాపారాలపై అధికారుల నిఘా ఏది?

మామూళ్ల ఆరోపణలపై విచారణ జరపాలని ప్రజల డిమాండ్

ఐదారు నెలల్లో 1,000 కిలోల బెల్లం సీజ్ చేశాం: ఎక్సైజ్ సూపరింటెండెంట్



వీడియో...

కొత్తగూడెం, నవంబర్ 16 (ప్రభాతవార్త):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పెద్దబజార్ బెల్లం విక్రయాలకు ప్రధాన కేంద్రంగా మారుతోందా? సాధారణ వ్యాపారం ముసుగులో భారీగా బెల్లం విక్రయాలు సాగుతున్నాయనే ఆరోపణలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. పెద్దబజార్ కేంద్రంగా బెల్లం కొనుగోళ్లు, విక్రయాలు జోరుగా సాగుతున్నాయని, ఇక్కడి నుంచి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు బెల్లం సరఫరా అవుతోందనే ప్రచారం స్థానికంగా వినిపిస్తోంది. ముఖ్యంగా

కేటీపీఎస్‌లో ఇంటి దొంగలపై విజిలెన్స్ విచారణ.?

ఉద్యోగాల పేరుతో ప్లాంట్ ఉద్యోగుల వసూళ్ల దందాపై సిఎండి సీరియస్

"వార్త" కథనాలపై ఆరా.!

ఖమ్మం క్రైమ్,కొత్తగూడెం ప్రభాతవార్త.

పవర్ ప్లాంట్ లో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను వంచి స్తున్న కొందరు కేటీపీఎస్ ఉద్యోగుల వ్యవహారంపై సంస్థ సీఎండీ సీరియస్ అయినట్లు తెలుస్తోంది. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని ఓ గ్రామానికి చెందిన ప్లాంట్ అటెండెంట్ కేటీపీఎస్ భూ నిర్వాసితుల వారసులకు ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ సుమారు 100 మందికి పైగా నిరుద్యోగులను వంచించి ఓ మైనార్టీ మహిళ, ఆమె భర్త, వారి బంధు వుల సహకారంతో కోట్ల రూపాయలు వసూళ్లు చేసి నాలుగేళ్లుగా అదిగో ఇదిగో అంటూ ఉద్యోగ నియామక పత్రాలు వచ్చేసాయి అంటూ మోసాలకు పాల్ప డుతున్న వైనంపై ఈనెల 12న "పాల్వంచ కేటీపీఎస్ లో ఉద్యోగాల పేరుతో ఘరానా మోసం " శీర్షికనం ప్రభాతవార్త కథనం ప్రచురించింది.

16లో...



బాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.

బాలల భద్రత, విద్య, ఆరోగ్యం, పోషణ, హక్కులకు ప్రాధాన్యత.

చిన్నారుల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి.



ఖమ్మం కలెక్టరేట్ నవంబర్ 16: (ప్రభాతవార్త)

బాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణిని సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు పిల్లలు, వారి తల్లిదండ్రులతో హాజరై జిల్లా కలెక్టర్ కు దరఖాస్తులు సమర్పించారు . కార్యక్రమంలో మొత్తం 19 అప్లికేషన్స్ రాగా, వాటిని పరిష్కారం కొరకు స్పాన్సర్షిప్ కొరకు జిల్లా సంక్షేమ అధికారిణి కి, ఆధార్, పుట్టిన తేదీ సర్టిఫికెట్స్ కొరకు గాను ఈజిల్లా మేనేజర్, అంగ వైకల్య ధృవీకరణల కొరకు గాను డిఆర్డీఏ పిడి కి, ఫీజు రీయం బర్స్మెంట్ కొరకు గాను జిల్లా విద్యాధికా రిణికి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. దరఖాస్తు లను సంబంధిత శాఖలు సమన్వయం చేసుకో వాలని వెంటనే పరిష్కరించాలని, పరిష్కార చర్యలపై నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బాలల భద్రత, విద్య, ఆరోగ్యం, పోషణ, హక్కులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. చిన్నారుల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోనెలా చర్యలు చేపట్టనున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ఏ. ప్రమీల, జిల్లా బాలల పరిరక్షణ అధికారిణి టి. విష్ణువందన, కార్మిక అధికారిణి వెంగమాంబ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డా. లక్ష్మీనారా యణ, సి.సి.ఆర్బి. సి.ఐ. రమేష్, డి.సి.పి. యూ. సిబ్బంది సోనీ, యశోద, శ్రీ లక్ష్మీ, నిరో షా,ప్రవంతి,సందీప్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

పిల్లల మాటకు విలువ ఇద్దాం.. వారి అభిప్రాయాలను గౌరవిద్దాం..

జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత సహదేవరావు.

బాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదికగా పిల్లల ప్రజావాణి.

జిల్లావ్యాప్తంగా 32 వినతులు.. విద్యార్థులతో ముఖాముఖిగా కలెక్టర్.



ములుగు ప్రభాతవార్త నవంబర్ 16:

బాలల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారంతో పాటు అభిప్రాయాలకు ప్రాధాన్యత కల్పించడమే లక్ష్యంగా ములుగు జిల్లాలో ప్రత్యేక పిల్లల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలల దినోత్సవం, బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకుని సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో ఖినా రోజు.. నా హక్కులు.. నా భవిష్యత్‌ఖి నినాదంతో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు విద్యార్థుల నుంచి వినతులు స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూనిసెఫ్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థులను ఆహ్వానించి ప్రజావాణి నిర్వహణ, సమస్యల పరిష్కార విధానాన్ని ప్రత్యక్షంగా వివరించారు. కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి పాఠశాలల్లో, నివాస ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. వారి అభిప్రాయాలను శ్రద్ధగా విని వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి సోమవారం జిల్లా, మండల స్థాయిల్లో ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఇతర శాఖల అధికారులు సమస్యలను పరిశీలిస్తారని, జిల్లా స్థాయిలో కలెక్టర్, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు పరిష్కార చర్యలు చేపడతారని వివరించారు. స్థానికంగా పరిష్కారం కాని సమస్యలను ప్రభుత్వ అనుమతుల కోసం రాష్ట్ర స్థాయికి పంపిస్తామని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాఠశాలల్లో లేదా నివాస ప్రాంతాల్లో ఎదుర్కొనే సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. పిల్లల ప్రజావాణిలో అందిన వినతులను పరిశీలించి, జిల్లా స్థాయిలో పరిష్కరించగల సమస్యలపై చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

32 దరఖాస్తుల స్వీకరణ..

జిల్లావ్యాప్తంగా నిర్వహించిన పిల్లల ప్రజావాణిలో మొత్తం 32 దరఖాస్తులు అందాయి. జిల్లాలోని 10 మండలాల్లో నిర్వహించిన కార్యక్రమాల ద్వారా 22, జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి ద్వారా మరో 10 దరఖాస్తులు స్వీకరించారు. పిల్లలు ఎలాంటి భయం, సంకోచం లేకుండా తమ సమస్యలను వెల్లడించేందుకు ప్రత్యేక డెస్క్‌ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు, జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత, డీఎస్పీ కిషోర్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె. ఓంకార్, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ ఏ. రమాదేవి, సంబంధిత శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పల్లె దవాఖానకు తాళం.. రోగులకు వైద్యం కరువు!

మధ్యాహ్నం ఒంటిగంటైనా తెరుచుకోని ఆసుపత్రి.. వైద్యులు, సిబ్బంది ఎక్కడ?

జిల్లా స్థాయి సమావేశం ఉంటే ప్రజలకు వైద్యం ఎవరు అందించాలి?



గోవిందరావుపేట, ప్రభాతవార్త:

పేద ప్రజలకు గ్రామస్థాయిలోనే మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసింది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా గోవిందరావుపేట మండల పరిధిలోని ప్రాజెక్ట్‌నగర్ పల్లె దవాఖాన ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది.సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట దాటినా ప్రాజెక్ట్‌నగర్ పల్లె దవాఖాన తలుపులు తెరుచుకోలేదు. విధులకు హాజరుకావాల్సిన వైద్యాధికారితో పాటు ఏఎన్ఎం, స్టాఫ్ నర్సులు, ఇతర వైద్య సిబ్బంది ఎవరూ ఆసుపత్రిలో అందుబాటులో లేకపోవడంతో వైద్యం కోసం వచ్చిన రోగులకు నిరాశే ఎదురైంది. అత్యవసర పరిస్థితుల్లో వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలు ఎక్కడికి వెళ్లాలంటూ గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

డీఎంహెచ్ఓ ఆగ్రహం.. సిబ్బందిపై విచారణ!

ఈ ఘటనపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) గోపాలరావును చరవాణి ద్వారా వివరణ కోరగా, జిల్లా స్థాయిలో సమావేశం ఉండటంతో ప్రాజెక్ట్‌నగర్ పల్లె దవాఖానకు చెందిన వైద్యాధికారిని సమావేశానికి హాజరయ్యారని తెలిపారు. అయితే వైద్యాధికారిణి సమావేశానికి వెళ్లినంత మాత్రాన ఆసుపత్రిలో వైద్య సేవలు నిలిచిపోవడానికి వీల్లేదని స్పష్టం చేశారు. స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఇతర సిబ్బంది ఆసుపత్రిలోనే ఉండి వైద్యం కోసం వచ్చే ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.ఆసుపత్రికి తాళం ఎందుకు వేశారు.? విధుల్లో లేని సిబ్బంది ఎక్కడ.? అనే అంశాలపై సంబంధిత వైద్యాధికారిని, విధులకు హాజరుకాని స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలను విచారణ చేస్తామని డీఎంహెచ్ఓ తెలిపారు. విధుల్లో నిరక్ష్యం వహించినట్లు తేలితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన సిబ్బంది ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని ఆదేశించారు.



15 రోజులుగా మూతపడిన శుద్ధి నీటి ప్లాంట్

తాగునీటి కోసం గ్రామీణుల అవస్థలు

డబ్బులు వెచ్చించి నీరు కొనుగోలు చేస్తున్న ప్రజలు

మరమ్మతులు చేయించాలంటూ సర్పంచ్, ఉపసర్పంచ్ వినతి

రుద్రంపూర్, నవంబర్ 16 ప్రభాతవార్త:

సింగరేణి ప్రభావిత ప్రాంతాల ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన రుద్రంపూర్ ప్యూరిఫైయర్ వాటర్ ప్లాంట్ నిర్వహణ లోపంతో నిరుపయోగంగా మారింది. గత 15 రోజులుగా ప్లాంట్ పనిచేయకపోవడంతో పరిసర గ్రామాల ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. వీకే ఓపెన్‌కాస్ట్ సమీపంలోని రుద్రంపూర్‌లో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్ ద్వారా రుద్రంపూర్‌తో పాటు గౌతంపూర్, ధన్‌బాద్, లక్ష్మీపురం తండా గ్రామాలకు, సింగరేణి కార్యాలయాలకు శుద్ధి చేసిన నీటిని సరఫరా చేస్తున్నారు. సాంకేతిక సమస్యలతో ప్లాంట్ నిలిచిపోవడంతో ప్రజలు డబ్బులు వెచ్చించి తాగునీరు కొనుగోలు చేయాల్సి వస్తోంది. ప్లాంట్‌కు వెంటనే మరమ్మతులు చేయించి తిరిగి అందుబాటులోకి తీసుకురావాలని సర్పంచ్ బానోత్ కేస్లీ, ఉపసర్పంచ్ తోట రాజు, పాలకవర్గ సభ్యులు వీకే ఓసీ ప్రాజెక్టు అధికారికి వినతిపత్రం అందజేశారు. అయినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంపై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ప్రమాదాల నివారణకు సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్

సింగరేణిలో జీరో హార్మ్ లక్ష్యంగా మూడు రోజుల శిక్షణ

ఐదు బ్యాచ్‌లుగా అధికారులకు అవగాహన కార్యక్రమాలు

భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి: జీఎం వెంకటరమణ

రుద్రంపూర్, నవంబర్ 16 ప్రభాతవార్త:



సింగరేణి గనుల్లో ప్రమాదాల నివారణకు సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్ (ఎస్ఎంపీ)ను సమర్థవంతంగా అమలు చేయాలని కొత్తగూడెం ఏరియా జీఎం సీహెచ్. వెంకటరమణ సూచించారు. సోమవారం కొత్తగూడెం ఏరియాలో ఎస్ఎంపీ అమలుపై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ప్రమాదాలకు దారితీసే పరిస్థితులను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. కొత్తగూడెం, ఇల్లందు, సత్తుపల్లి ఏరియాలకు చెందిన గనులు, వివిధ విభాగాల అధికారులు, ఎస్ఎంపీ బృంద సభ్యులకు నవంబర్ 16 నుంచి డిసెంబర్ 5 వరకు ఐదు బ్యాచ్‌లుగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. జీరో హార్మ్ లక్ష్యంతో ప్రమాదరహిత పని వాతావరణం కల్పించడమే కార్యక్రమ ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో ఎం. గోవిందరావు, వి. రామకృష్ణ, కే. రాములు, సీహెచ్. రాజయ్య, జి.వి. విజయ్ కుమార్, జి. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులను సత్కరించిన అయ్యప్ప ట్రస్ట్

అయ్యప్ప ఆలయం నిర్మాణానికి స్థలం కేటాయించాలని అధికారులకు విన్నవించిన భక్తులు

కామేపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన కామేపల్లి లో శ్రీ శిరిడి సాయిబాబా మందిరంలో అయ్యప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో మొండ్రు పుల్లయ్య గురు స్వామి, ఆరుద్ర బ్రహ్మం గురుస్వామి ల ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప భక్తులకు నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తొలుత భక్తులు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో అయ్యప్పకు పూజలు నిర్వహించారు. తాసిల్దార్ కేవీ శ్రీనివాసరావు, ఎంపీడీవో ధరావత్ సోంలాల్, ఎం పి ఓ వివిఎస్ శాస్త్రి, మండల ప్రజా పరిషత్ సూపరిండెంట్ తన్నీరు నరేందర్, మాజీ సర్పంచ్ అజ్మీర హరినాయక్, అజ్మీర రవి అయ్యప్ప ట్రస్ట్



విజ్ఞప్తి మేరకు నిత్య అన్నదాన కార్యక్రమం ప్రారంభానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులు శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం అయ్యప్ప ఆలయం నిర్మాణానికి స్థలం కేటాయించి సహకరించాలని అయ్యప్ప భక్తులు



పుల్లయ్య గురుస్వామి, బ్రహ్మం గురు స్వామి ఆధ్వర్యంలో విన్నవించారు. దీంతో అధికారులు సానుకూలంగా స్పందించినట్లు భక్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు చల్లగుండ్ల రాము, సెల్ పాయింట్ వెంకట్, కేశగాని శ్రీనివాస్ గౌడ్, కేలోత్ కిషన్ పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఉన్న అంగన్వాడి భవనాన్ని తొలగించండి

తల్లాడ నవంబర్ 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్నారు గ్రామంలో ఉన్న ఆరవ అంగన్వాడి కేంద్ర భవనం శిథిలావస్థకు చేరిందని వెంటనే దాన్ని తొలగించి నూతన భవనానికి నిధులు మంజూరు చేయాలని మా రత్తమ్మ స్వచ్ఛంద సంస్థ సేవ సొసైటీ నిర్వాహకులు ఇస్నేపల్లి శ్రీనివాస్ సోమవారం



నిర్వహించిన ప్రజావాణిలో ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజుకు ఎంఈఓ ఎన్ దామోదర ప్రసాద్కు ఫిర్యాదు చేశారు భవనం శిథిలావస్థకు చేరడం వల్ల బిటలు భారీ ఇబ్బందులు కలిగే ప్రమాదం ఉందని తక్షణమే దాని తొలగించి భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కావేటి కృష్ణమూర్తి జిల్లెల్ల మహేష్ పాల్గొన్నారు

స్వాతంత్ర సమరయోధుడు ప్రతాప్ రెడ్డి

మృతి తల్లాడ నవంబర్ 16 ప్రభాతవార్త



తల్లాడ కు చెందిన స్వాతంత్ర సమరయోధులు యాచ వర పు ప్రతాపరెడ్డి 85 సోమవారం మృతి చెందారు గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు ప్రతాప్ రెడ్డికి కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నాడు

బిల్లుపాడు లో ఇరుముడి కార్యక్రమం



తల్లాడ నవంబర్ 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామ లో అయ్యప్ప భక్తులు సోమవారం శబరిమలై కు తరలి వెళ్లారు ఆంజనేయస్వామి దేవాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు బంధువుల తో ఆలయం కిటకిటలాడింది ఈ కార్యక్రమంలో జక్కంపూడి కిషోర్ స్వామినేని రామపురం జక్కంపూడి రమేష్ ఎన్నిక నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

పదవ తరగతి మండల టాపర్ రేపల్లె కావ్యకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఘన సన్మానం

పెనుబల్లి, నవంబర్ 16, ప్రభాతవా ర్త



గత సంవత్సరం జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో పెనుబల్లి మండల స్థాయిలో ప్రథమ స్థానం (మండల్ టాపర్) సాధించిన విద్యార్థిని రేపల్లె కావ్యను శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఉత్తమ మార్కులు సాధించి మండలానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిన కావ్యకు సత్తుపల్లి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ బండి రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టూరి భాస్కరరావు, వందనం డి.ఓ చలమాల నరసింహారావు చేతుల మీదుగా ప్రత్యేక పురస్కారాన్ని అందజేసి అభినందించారు. నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా వారిలో మరింత ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు చలమాల సంధ్యారాణి, కల్లూరు డి.ఓ రవికుమార్, అశ్వరావుపేట డి.ఓ రాంబాబు, బి.డి.ఇ లు కొండా నరసింహారావు, భూక్య గోపితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కావ్యను అభినందించారు.

పది ఎకరాల భూస్వామికి దివ్యాంగుల పింఛన్ విచారణ జరిపించాలని ప్రజావాణిలో ఫిర్యాదు

పెనుబల్లి, నవంబర్ 16, ప్రభాతవా ర్త

పది ఎకరాల భూమి ఉండి, ఎలాంటి వైకల్యం లేని వ్యక్తికి నిబంధనలకు విరుద్ధంగా దివ్యాంగుల పింఛను మంజూరు చేశారని ఆరోపిస్తూ సీతారాంపురం గ్రామస్తులు సోమవారం ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు. మండల పరిధిలోని ముత్తగూడెం పంచాయతీలో గల సీతారాంపురం గ్రామానికి చెందిన యరమల శ్రీనివాసరెడ్డి తప్పుడు మార్గంలో దివ్యాంగుల సర్టిఫికెట్ సంపాదించి, అక్రమంగా ప్రభుత్వ పింఛను పొందుతున్నాడని వారు ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నారు. అసలైన అర్హులైన పేదలకు పింఛన్లు అందకుండా, ఇలా అనర్హులు ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేయడం పట్ల గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే



స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, సదరు వ్యక్తి పింఛను రద్దు చేయడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఫిర్యాదు అందించిన వారిలో కే. శ్రీనివాస్ రెడ్డి, వి. వెంకటేశ్వరరెడ్డి తదితర గ్రామస్తులు ఉన్నారు.

నేరాలు-దారుణాలు

రైలు కిందపడి హమాలీ కూలి ఆత్మహత్య

అనారోగ్య కారణాలే కారణంగా ఫిర్యాదు



మధిర నవంబర్ 16 ప్రభాతవార్త

అనారోగ్యంతో బాధపడుతున్న మధిర పట్టణం ఎస్సీ కాలనీకి చెందిన గద్దల రజనీకాంత్ (47) సోమవారం ఉదయం రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు కుటుంబ సభ్యుల కథనం మేరకు మృతుడు హమాలీ గా జీవనం సాగిస్తున్నాడు ఇతనికి కడుపు నొప్పితో పాటు ఇతర అనారోగ్య కారణాలతో రెండు రోజులుగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సోమవారం ఉదయం ఆసుపత్రి నుండి తనకు తానుగా బయటికి వచ్చినట్లు తెలుస్తున్న క్రమంలో మధిర రైల్వే స్టేషన్ సమీపంలో ప్రయాగ్ రాజ్ ఎక్స్రెస్ రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య వివాహమైన కూతురు ఒక కొడుకు ఉన్నారు. రజనీకాంత్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు అన్న విషయం మృతుని కుటుంబంలో ఎస్సీ కాలనీలో విషాదాన్ని నింపింది. ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యంతో దిక్కులుతున్న మృతుడు ఆసుపత్రి వైద్యులకు సిబ్బందికి చెప్పకుండానే బయటకు వచ్చి ఆత్మహత్య చేసుకోవడం పై కుటుంబ సభ్యులు వైద్య సిబ్బంది నిర్లక్ష్యం తోనే మృతుడు బయటకు వచ్చి ఆత్మహత్యకు పాల్పడ్డాడని, సిబ్బంది కఠినమైన చర్యలు తీసుకొని ఉంటే ఈ సంఘటన జరిగి ఉండేది కాదన్న ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే ఎస్సై సిహెచ్ వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు. సమాచారం తెలుసుకున్న తక్షణమే సంఘటన స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించి ఆర్కే ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ అధినేత రామకృష్ణ సహకారంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర ఏరియా ఆసుపత్రికి తరలించి అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

లక్ష గాజులతో అమ్మవారికి అలంకరణ



తల్లాడ నవంబర్ 16 ప్రభాతవార్త

తల్లాడ పంచాయతీ శివారులో ముత్యాలమ్మ దేవాలయంలో ఉన్న అమ్మవారిని లక్ష గాజులతో అలంకరించారు కార్తీక మాసాన్ని పురస్కరించుకొని మహిళలు అమ్మవారికి గాజులతో అలంకరించి పూజా కార్యక్రమాలు చేపట్టారు ఈ కార్యక్రమంలో మహిళలు అమ్మవారిని అలంకరించే బాధ్యత తీసుకున్నారు



జల సంరక్షణకు ఇంకుడు గుంతలు నిర్మాణ పనులు ప్రారంభం

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (నవంబర్ 16)



దుమ్ముగూడెం మండల పరిధిలోనిపెద్దనల్లబెల్లి గ్రామ పంచాయతీలో పర్యావరణ పరిరక్షణతో పాటు భూగర్భ జలాల పెంపే లక్ష్యంగా ఇంకుడు గుంతల నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ మడకం సారక్క సోమవారం ప్రారంభించారుఈ సందర్భంగా సర్పంచ్ మడకం సారక్క మాట్లాడుతూ వర్షపు నీటిని వృథాగా పోనివ్వకుండా భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించవచ్చని తెలిపారు రాబోయే తరాలకు నీటి కొరత లేకుండా చూడాలంటే నేటి నుంచే జల సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారుగ్రామ అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ నీటి వనరుల సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్తామని ప్రస్తుతం ఉన్న ఎల్ నిను ప్రభావంతో నీటిని పొదుపుగా వాడుకోవాలని నీటిని సంరక్షి ంచుకోవాలని ఆమె ప్రజలకు తెలిపారుఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ అచ్చే మల్లికార్జునరావు ఉపసర్పంచ్ తెల్లం రమేష్ కణితి సమ్మయ్య కనుబుద్ది దేవా ఫీల్డ్ అసిస్టెంట్ పర్షిక రామకృష్ణ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని తెల్లం వైష్ణవి

వాలీబాల్ క్రీడలో రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం కైవసం

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (నవంబర్ 16)



సంగారెడ్డిలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ ఫెడరేషన్ క్రీడలలో అండర్ 14 విభాగం వాలీబాల్ క్రీడలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం కే రేగుబల్లి 1 గిరిజన బాలికల ఉన్నత ఆశ్రమ (పియంశ్రీ) పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని తెల్లం వైష్ణవి ఉత్తమ ప్రతిభను కనబరిచింది ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇటీవల జరిగిన జిల్లాస్థాయి క్రీడలలో చక్కని క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి సెలక్టర్ల దృష్టిని ఆకర్షించిన వైష్ణవి రాష్ట్రస్థాయి అండర్ 14 వాలీబాల్ క్రీడలకు ఎంపిక అయింది ఉమ్మడి ఖమ్మం జిల్లా వాలీబాల్ టీంలో చోటు దక్కించుకుంది నవంబర్ 13, 14, 15 తేదీలలో సంగారెడ్డి పట్టణంలో జరిగిన స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ లో వాలీబాల్ క్రీడలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ద్వితీయ స్థానం సాధించగా ఈ టీంలో ప్రాతినిధ్యం వహించిన తెల్లం వైష్ణవి ఉత్తమ ప్రతిభను క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి జట్టు విజయానికి మంచి ప్రదర్శన చేసింది రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన వాలీబాల్ క్రీడాకారిని తెల్లం వైష్ణవిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సావిత్రి పిడి వెంకటేశ్వర్లు పిఈటి పార్వతి పలువురు ఉపాధ్యాయులు అభినందిం చారు వైష్ణవి ముసుముందు రాష్ట్ర జాతీయ క్రీడా వేదికల మీద తన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి ఉన్నత శ్రేణి క్రీడాకారునిగా ఎదగాలని ఆకాంక్షి ంచారు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు

అందే విధంగా చూస్తాం

ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు

చర్ల, నవంబర్ 16,(ప్రభాతవార్త)



కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందే విధంగా కృషి చేస్తామని నియోజకవర్గంలోని ప్రతి పేదవారికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే వెంకట్రావు అన్నారు. సోమవారం స్థానిక కళాభవన్ లో వృద్ధాప్య వితంతు ఆసరా పింఛన్ల కళ్యాణ లక్షి ్మ చెక్కుల పంపిణీ స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ఇందులో భాగంగా వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళలకు పెన్షన్లు అందించడం జరిగిందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పెన్షన్లు లేక అనేకమంది ఇబ్బందులకు గురయ్యారని గుర్తు చేశారు. విద్య వైద్యం త్రాగునీటి రంగాలకు వై ప్రత్యేక దృష్టిసారించి కృషి చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా మండల కేంద్రమైన చర్లలో 10 కోట్ల వేగంతో 30 పడకల ఆసువత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని త్వరితగతిన పనులు పూర్తిచేసుకుని ప్రజలకు అందుబాటులోకి రాను న్న దని అన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ చేయాలంటే హైదరాబాద్ ఖమ్మం వంటి ప్రాంతాలకు వెళ్లి చేయించుకోవాల్సి వచ్చేదని నిరుపేద అవసరాలను దృష్టిలో పెట్టుకొని చర్లలోనే డయాలసిస్ కేంద్రం ప్రభుత్వం మంజూరు చేసిందని దీనిని ఇప్పటికే ప్రజలు వినియోగించుకుంటున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడం కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్ యమని అందులో భాగంగా ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాలు జరుగుతున్నాయని మన నియోజకవర్గంలోని బండిరేవు గ్రామంలో ఇప్పటికే పనులు జరుగుతున్నాయి అన్నారు. పాఠశాల నిర్మాణం పూర్తయితే 2500 మంది విద్యార్థులు ఒకే చోట విద్యను అభ్యసించేందుకు అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో అడుగు ముందుకేసి ప్రతి నియోజకవర్గానికి తెలంగాణ మోడల్ స్కూల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారని ఆ స్కూల్ చర్ల మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో నిర్మిస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. నిరుపేదలకు పక్కా అని ఇల్లు నిర్మించే కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయని నియోజకవర్గంలోని లబ్ధిదారులను దృష్టిలో పెట్టుకొని మరో రెండు వేల అదనపు ఇళ్లను మంజూరు చేయాలని ఇప్పటికే సంబంధిత శాఖ మంత్రి ముఖ్య మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని త్వరలోనే అనుమతులు రానున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులను స్మార్ట్ కార్డులను ఆసరా పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో బి.నాగలక్షి ్మ తాసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో ఈదయ్య సర్పంచ్ పూజారి సామ్రాజ్యం చర్ల సత్యనారాయణ పురం సొసైటీ చైర్మన్లు పరుచూరి రవికుమార్ రాజు వివిధ పంచాయతీల సర్పంచులు సెక్రటరీలు లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు

చేయూత ద్వారా పెన్షన్

మంజూరు పత్రాలు అందించిన

ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (నవంబర్ 16)



అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు చేయూత పథకం ద్వారా లబ్ధిదారులకు మంజూరైన టెన్షన్ పత్రాలను సోమవారం ఆయన చేతుల మీదుగా అందించారు దుమ్ముగూడెం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట వేసిందని అన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు చేయూత ద్వారా దుమ్ముగూడెం మండలంలోని మంజూరు అయిన 964 పెన్షన్ పత్రాలను ఆయన లబ్ధిదారులకు అందించారు ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్షి ్మ మండల స్పెషల్ ఆఫీసర్ విజయలక్షి ్మ ఎంపీడీవో వివేక్ రామ్ ఎం పి ఓ వీరారెడ్డి భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ దుమ్ముగూడెం పోలీస్ అధికారులు గ్రామపంచాయతీ సర్పంచులు కార్యదర్శులు లబ్ధిదారులు ప్రజాప్రతినిధులు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీపీటీ5204 వరి విత్తనోత్పత్తిపై క్షేత్ర ప్రదర్శన

నాణ్యమైన విత్తనోత్పత్తితో రైతులకు

అధిక ప్రయోజనాలు

శాస్త్రవేత్త డాక్టర్ టి. భరత్

బూర్గంపహాడ్, ప్రభాత వార్త:



భద్రాద్రి కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పీజేటీఏయూ-నాబార్డ్-పీఏసీఎస్ ప్రాజెక్టులో భాగంగా సోమవారం బూర్గంపహాడ్‌లో బీపీటీ5204 వరి విత్తనోత్పత్తిపై క్షేత్ర ప్రదర్శన, రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. ప్రాజెక్టు ద్వారా ఉత్పత్తి చేసిన నాణ్యమైన వరి విత్తనాలను రాబోయే పంట కాలంలో రైతులు వినియోగించుకోవాలని సూచించారు.అనంతరం నాబార్డ్ ఖమ్మం జిల్లా అభివృద్ధి మేనేజర్ సుజిత్ కుమార్ మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడం, సహకార సంఘాల ద్వారా విత్తనోత్పత్తిని ప్రోత్సహించడం ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమని తెలిపారు.నాణ్యమైన విత్తనోత్పత్తి ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయవచ్చని పేర్కొన్నారు.భద్రాద్రి కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ టి. భరత్ మాట్లాడుతూ, బీపీటీ5204 వరి విత్తనోత్పత్తిలో రైతులు పాటించాల్సిన శాస్త్రీయ సాగు పద్ధతులు, సాంకేతిక మెలకువలను వివరించారు. విత్తనోత్పత్తి నుంచి పంట కోత, ఆరబెట్టడం, నిల్వ చేసే వరకు ప్రతి దశలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విత్తన నాణ్యతను కాపాడినప్పుడే రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.అనంతరం అధికారులు, శాస్త్రవేత్తలు విత్తనోత్పత్తి క్షేత్రాలను సందర్శించి పంటను పరిశీలించారు. ప్రాజెక్టు ద్వారా ఉత్పత్తి చేసిన వరి విత్తనాలను బస్తాల్లో నింపే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు విత్తనాల ఎంపిక, నాణ్యత ప్రమాణాలు, నిల్వ పద్ధతులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు తాతారావు, జిల్లా సహకార అధికారి కార్యాలయ అసిస్టెంట్ రిజిస్ట్రార్ రాజు, డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ ఉసుమతి, వ్యవసాయ అధికారి మణిశంకర్, సర్పంచ్ నాగరాజు, పీఏసీఎస్ సీఈఓ ప్రసాద్, పీఏసీఎస్ డైరెక్టర్ తొక్కల అనిత, వ్యవసాయ విస్తరణ అధికారి రావళిక, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఆర్ జె సి కృష్ణకు సన్మానం

ఖమ్మం నవంబర్ 16, ప్రభాత వార్త:

మున్నూరుకాపు వన భోజనాలు విజయవంతం అయిన సందర్భంగా ఆర్ జె సి కృష్ణ కి మున్నూరుకాపు కాపు జేఏసీ నేతలు ఘన సన్మానం చేశారు. ఖమ్మంలోని కాళ్ళ రామారావు మామిడి తోటలో మున్నూరుకాపు వన భోజనాలు అత్యంత వైభవంగా, వేలాది మంది సామాజిక వర్గీయుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని



చరిత్రాత్మక రీతిలో విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన ఆర్ జె సి, ఎస్ బి ఐ టి విద్యాసంస్థల చైర్మన్ గుండాల కృష్ణ ను మున్నూరుకాపు కాపు జేఏసీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గుండాల కృష్ణ మాట్లాడుతూ... "అందరం ఐక్యంగా ఉంటూ సామాజిక వర్గ అభివృద్ధికి కృషి చేయాలని, ఇలాంటి వన భోజనాల కార్యక్రమాలు కుటుంబాల మధ్య అనుబంధాలను పెంచడమే కాకుండా, ఐక్యతను చాటి చెబుతాయని అన్నారు. మున్నూరుకాపు కాపు జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మడూరి సైదారావు, జిల్లా అధ్యక్షులు యర్రా అప్పారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజా, జిల్లా యువజన అధ్యక్షులు మాటేటి రవి, నగర అధ్యక్షులు నరేష్ నాయుడు, నగర ఉపాధ్యక్షులు కొత్త రాజారామ్, నగర కార్యదర్శి వీసరి అంజయ్య తదితర ముఖ్య నాయకులు, పెద్ద ఎత్తున సామాజిక వర్గీయులు పాల్గొన్నారు.



జర్నలిస్టుల నోటికాడి ముద్ద లాక్కుంటారా ?

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వండి

శభాష్ అనిపించుకోండి

మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ముగ్గురు మంత్రుల దృష్టికి తీసుకువెళ్తా

డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

జర్నలిస్టులకు అన్యాయం

చేస్తే ఫెన్సింగ్ తొలగించుడే

బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ్ వాసుదేవ్

జర్నలిస్టుల కాలనీకి సీఎం శంకుస్థాపన చేయాలి

తెలంగాణ జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు

ఆకుతోట ఆదినారాయణ

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కేవరకు వారికి

అండగా ఉంటాం

పలు రాజకీయ పార్టీ నేతల భరోసా

ఖమ్మం కలెక్టరేట్ ఎదుట టి జె ఎఫ్

జర్నలిస్టుల ధర్నా..కలెక్టర్ కు వినతి

ఖమ్మం నవంబర్ 16,ప్రభాతవార్త

జర్నలిస్టుల నోటికాడి ముద్దను లాక్కుంటారా? వారివి గొంతెమ్మ కోరికలు కావు. గత కెసిఆర్ ప్రభుత్వంలో ఖమ్మం జర్నలిస్టులకు 23.2 ఎకరాల స్థలాన్ని హౌసింగ్ సొసైటీకి కేటాయిస్తూ క్యాబినెట్ ఆమోదం పొందింది. వాటిని అమలు చేయాల్సిన బాధ్యత ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులపై ఉందని బి ఆర్ ఎస్ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. జర్నలిస్టులు చేపట్టిన ధర్నా కార్యక్రమానికి కాంగ్రెస్, బి ఆర్ ఎస్, బిజెపి, సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, మాస్ లైన్, జనసేన పార్టీ,కవిత టిఆర్ఎస్ పార్టీ, ఆధార్ పార్టీ



తోపాటు విద్యార్థి, యువజన, కుల సంఘాల నేతలు తరలివచ్చి జర్నలిస్టులు చేపట్టిన ధర్నాలో పాల్గొని తమ సంపూర్ణ మద్దతును తెలియజేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ... ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆనాడు కెసిఆర్ స్వయంగా ఖమ్మం సభలో ప్రకటించి ఇచ్చిన మాట ప్రకారం క్యాబినెట్లో ఆమోదం పొంది జీవో 147ను విడుదల చేసి 23.2 ఎకరాల ఎన్ఎస్పి స్థలాన్ని కేటాయించడం జరిగిందని అన్నారు. దురదృష్టవశాత్తు ఎన్నికల రావటంతో అప్రక్రియ నిలిచిపోయిందని అన్నారు. ఆ ఎన్నికల్లో తిరిగి బి ఆర్ ఎస్ గెలిచి ఉంటే ఈపాటికి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వచ్చేవని వివరించారు. ఒక్క కన్నుతో ఖమ్మం జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి జర్నలిస్టులకు జీవో తీసుకువచ్చానని, కానీ ముగ్గురు మంత్రులు ఖమ్మంలో ఉండి ఆరు కండ్లతో జర్నలిస్ట్ కాలనీ ఎందుకు నిర్మించలేకపోయారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాజకీయాలు ముఖ్యం కావని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి శభాష్ అనిపించుకోవాలని సూచించారు.

ముగ్గురు మంత్రుల దృష్టికి తీసుకు వెళ్తా
డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ... జర్నలిస్టులు చేస్తున్న పోరాటం న్యాయబద్ధమైనదని, ఎంతోకాలంగా సమస్య పరిష్కారం కావడం లేదని, వారి సమస్య పరిష్కారం కోసం ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. త్వరలో ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లా పర్యటనకు వస్తున్నారని, ముఖ్యమంత్రి చేత తీపి కబురు అదే విధంగా తన వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

జర్నలిస్టులది న్యాయబద్ధమైన డిమాండ్
ఖమ్మం అర్బన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి

జర్నలిస్టులది న్యాయబద్ధమైన డిమాండ్ అని, ఎన్నో ఏండ్లుగా వారు పోరాటం చేస్తున్నారని ఆ సమస్య పరిష్కారానికి పరిష్కారం చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కాలయాపన చేయటం వల్ల మంచిది కాదన్నారు. మంత్రి తుమ్మల తన ఇంటి వద్దకు వచ్చిన సందర్భంలో జర్నలిస్టులతో చర్చించటం జరిగిందని గుర్తు చేశారు. జర్నలిస్టులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

పెన్సింగ్ తొలగించుడే:బిజెపి నేతలు

జర్నలిస్టులకు కేటాయించిన స్థలానికి కొంతమంది ముళ్ళ కంచ వేయించారని, జర్నలిస్టులకు దక్కాల్సిన ఇళ్ల స్థలాలు సీఎం పర్యటన వచ్చేనాటికి ప్రకటన వెల్లువడక పోతే వేసిన ఫెన్సింగ్ తొలగించుడేనని బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ్, బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. మీరు అధికారంలోకి రావడానికి జర్నలిస్టుల కృషి ఎంతో ఉందని వారిని వారి సేవలను వాడుకొని వదిలివేయటం సమంజసం కాదని పేర్కొన్నారు. న్యాయబద్ధమైన జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఏ కార్యక్రమం చేపట్టిన వారికి సంపూర్ణ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు.

సమస్య పరిష్కారమయ్యే వరకు దశల వారి ఉద్యమాలు
టి జే ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ చిర్రా రవి

మూడు దశాబ్దాలుగా జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని, గత ప్రభుత్వం జీవో జారీ చేస్తూ క్యాబినెట్ ఆమోదం పొంది 23 ఎకరాల రెండు కుంటల స్థలాన్ని కేటాయించిందని వాటిని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర క్యాబినెట్లో ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఉండి కూడా ఈ సమస్యను నేటికీ కూడా పరిష్కరించలేకపోవడం బాధాకరం అన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైందని అటువంటి జర్నలిస్టులను రోడ్డుపాలు చేయటం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లా చెందిన ముగ్గురు మంత్రులు చొరవ తీసుకొని తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో దశల వారి ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.

ఇంటి స్థలాల ప్రక్రియ ను వేగవంతం చెయ్యాలి :గడల శ్రీనివాస్

ఇంటి స్థలాల ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేయాలని సొసైటీ స్థలాన్ని జనసేన తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గడల శ్రీనివాస్, ఖమ్మం నియోజకవర్గ ఇన్చార్జి మిర్యాల రామకృష్ణ ఈ సందర్భంగా అన్నారు, జర్నలిస్టులు చేపట్టే ఏ కార్యక్రమానికైనా తమ పార్టీ పక్షాన సంపూర్ణ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమానంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ కు జర్నలిస్టుల బృందం వినతి పత్రం అందజేశారు. ప్రముఖ వైద్యులు గోంగూర వెంకటేశ్వర్లు, ప్రముఖ న్యాయవాది తిరుమల రావు,టి జె ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, మందుల ఉపేందర్, బిగ్ టీవీ భాస్కర్, ఉదయ్, మందటి వెంకటరమణ, వనం నాగయ్య, కలువకోలను హరీష్ రావు, యలమందల జగదీష్, శర్మ, కె.వి. మోహన్ ,నగర కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కీ గోపి, జర్నలిస్టు నేతలు జీవన్ రెడ్డి, ముత్యాల కోటేశ్వరరావు, పానకాల రావు, తిరుపతి రావు, మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి,రోజా, మాధవి, కిరణ్మయి, సాయి, కళ్యాణ్ నరసింహారావు, కూరపాటి నరేష్, యాదగిరి ,లింగయ్య, నాగ శేఖర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు హుస్సేన్, రాష్ట్ర నాయకులు కిషన్ నాయక్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి సి వై.పుల్లయ్య, ఆవుల అశోక్, జార్జి రెడ్డి పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి సురేష్, ఐసా జిల్లా కార్యదర్శి అశోక్, పీడీఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి కోల లక్ష్మీ నారాయణ, ఐఎఫ్. టీయు జిల్లా అధ్యక్షుడు గౌని మోహన రావు, పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ, తదితరులున్నారు.

క్రిస్టియన్, మైనారిటీలకు క్రేన్ ఆపరేటర్ శిక్షణ, ఉపాధి అవకాశాలు

దరఖాస్తుల ఆహ్వానం.. ..

జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మహ్మద్ ముజాహిద్.

ఖమ్మం కలెక్టరేట్ నవంబర్ 16: (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 202627 సంవత్సరానికి గాను అర్హులైన క్రిస్టియన్ మైనారిటీలకు డ్రోన్ ఆపరేటర్ శిక్షణ, ఉపాధి కల్పించుట కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మహమ్మద్ ముజాహిద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు క్రిస్టియన్ మైనారిటీ అయి ఉండటంతో పాటు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. పట్టణ ప్రాంతాల వారైతే రూ. 2 లక్షల లోపు, గ్రామీణ ప్రాంతాల వారైతే రూ. 1.50 లక్షల లోపు వార్షిక ఆదాయ ధృవీకరణ పత్రం కలిగి ఉండాలని తెలిపారు . ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 21వ తేదీలోపు వి. వెంకటాయపాలెంలోని కలెక్టరేట్ రెండవ అంతస్తు, ఎస్29లో గల జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో గాని, లేదా గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా గణేష్ ప్లైవుడ్ పైన రెండవ అంతస్తులో గల శ్రీ సాయినాథ్ ఎడ్యుకేషనల్ !! రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో గాని సమర్పించాలని సూచించారు. ఇతర వివరాల కోసం 9704003002 మొబైల్ నంబరును సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలి

నిర్ణీత గడువులోగా వినతులు పరిష్కరించాలి

'నా రోజు.. నా హక్కులు.. నా భవిష్యత్'

నినాదంతో పిల్లల ప్రజావాణి

మొత్తం 73 బాలల దరఖాస్తుల స్వీకరణ

అదనపు కలెక్టర్ వేణుగోపాల్

కొత్తగూడెం, నవంబర్ 16 ప్రభాతవార్త:



ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, డీపీఓ అనూషతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా భూ సమస్యలు, రెవెన్యూ, సంక్షేమ పథకాలు, పింఛన్లు, గృహాలు, ఉపాధి, మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయి. పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ, యూనిసెఫ్ భాగస్వామ్యంతో 'నా రోజు.. నా హక్కులు.. నా భవిష్యత్' నినాదంతో పిల్లల ప్రజావాణి నిర్వహించారు. ఇందులో విద్యార్థులు తమ సమస్యలు, అవసరాలు, అభిప్రాయాలను అధికారులకు వివరించగా మొత్తం 73 దరఖాస్తులు స్వీకరించారు. బాలల హక్కులు, విద్య, ఆరోగ్యం, రక్షణకు ప్రాధాన్యతనిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజావాణిలో బాబు క్యాంపునకు చెందిన స్పందన తన కుమారుడి పెండింగ్ స్కాలర్‌షిప్ మంజూరు చేయాలని, ములకలపల్లి మండలం చంద్రుకుంట రాజాపురానికి చెందిన 34 మంది రైతులు పోడు భూములకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇవ్వాలని వినతులు సమర్పించారు. పినపాకకు చెందిన భానోత్ వెంకటేశ్వర్లు ఉపాధి కల్పించాలని కోరారు. పిల్లల ప్రజావాణిలో లక్ష్మీదేవిపల్లి మండలం పునుకుల చెలకకు చెందిన వెకో గణేష్ తన ఇద్దరు పిల్లలకు ఆధార్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. మణుగూరు మండలం ధమ్మక్కపేటకు చెందిన బట్ట జోష్ణ, అశ్వాపురం మండలం కొత్తూరుకు చెందిన 12 ఏళ్ల కనితి శ్రీవల్లి తమ చదువు కొనసాగించేందుకు మిషన్ వాత్సల్య పథకం కింద ఆర్థిక సహాయం అందించాలని దరఖాస్తు చేశారు. ఈ వినతులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి అర్హతల మేరకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్లు ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.ఎం. తార, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, బాలల సంరక్షణ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



రైల్వే స్థలం కేటాయింపు శుభపరిణామం

సెంట్రల్ లైటింగ్‌కు

రూ. కోటి కేటాయింపు

హేమచంద్రాపురం రోడ్డుకు

తీరనున్న ట్రాఫిక్ కష్టాలు

కొత్తగూడెం టౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త:

రైల్వే స్టేషన్ నుంచి హేమచంద్రాపురం వరకు రహదారి విస్తరణకు 20 ఫీట్ల స్థలాన్ని కేటాయించేందుకు రైల్వే శాఖ అంగీకరించడం శుభపరిణామమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం అయన మీడియాతో మాట్లాడుతూ, ప్రజల చిరకాల వాంఛ అయిన ఈ రోడ్డు విస్తరణ కోసం రైల్వే ఉన్నతాధికారులతో పలుమార్లు చర్చలు జరిపి, వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. తమ నిరంతర కృషికి ఫలితంగా రైల్వే శాఖ సానుకూలంగా స్పందించి స్థలం కేటాయించేందుకు ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ రహదారిని మరింత సుందరంగా, సురక్షితంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు నిమిత్తం రూ. కోటి నిధులను



కేటాయించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ విస్తరణ పనులు పూర్తయితే రైల్వే స్టేషన్ నుంచి హేమచంద్రాపురం మార్గంలో నిత్యం ఎదురవుతున్న తీవ్ర ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుం దని పేర్కొన్నారు. ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు, పట్టణ అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో జిల్లా క్రీడాకారులు సత్తా చాటాలి

లోగో, మస్కట్ పోస్టర్లను

ఆవిష్కరించిన అదనపు కలెక్టర్

వేణుగోపాల్

డిసెంబర్ ll నుంచి 22 వరకు

రాష్ట్రవ్యాప్తంగా క్రీడా పోటీలు

క్రీడాకారులకు సర్టిఫికెట్లతో

భవిష్యత్తులో గుర్తింపు

కొత్తగూడెం టౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త:



ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో జిల్లా క్రీడాకారులు పాల్గొని ప్రతిభ చాటడంతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ఆకాంక్షించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా యువజన, క్రీడల అధికారి బి. అనూషతో కలిసి 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ లోగో, మస్కట్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 11 నుంచి 22 వరకు రాష్ట్ర ప్రభుత్వం ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు లభించే సర్టిఫికెట్లకు భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలోని పాఠశాలలు, జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలల్లో క్రీడలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రధాన కూడళ్లు, బస్టాండ్లలో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు.

రూ.5 లక్షల జీవిత బీమా..

అర్హులైన ప్రతి కుటుంబానికి భరోసా!

నవంబర్ 19 నుంచి డిసెంబర్ 19

వరకు ప్రత్యేక నమోదు శిబిరాలు

జిల్లాలో 100 శాతం ఎన్‌రోల్‌మెంట్

లక్ష్యంగా అధికారుల కార్యాచరణ

ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపల్

వార్డులో ప్రత్యేక కేంద్రాలు

అర్హత ఉన్న కుటుంబాలు అవకాశాన్ని

సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్

కొత్తగూడెం, నవంబర్ 16 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి జిల్లాలో ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. ఈ పథకం కింద అర్హులైన ప్రతి కుటుంబాన్ని నమోదు చేయాలని, ఒక్క కుటుంబం కూడా మిగిలిపోకుండా 100 శాతం ఎన్‌రోల్‌మెంట్ లక్ష్యంగా పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 19 వరకు నెల రోజుల పాటు గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల వారీగా ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సోమవారం ఐడీఓసీ



కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జెడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి అనూషతో కలిసి మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీఎంలతో ఆయన సమీక్ష నిర్వహించారు. శిబిరాల ఏర్పాటు, దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్ నమోదు తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ... కుటుంబానికి ప్రధాన జీవనాధారంగా ఉన్న సంపాదనపరుడు అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా రూ.5 లక్షల జీవిత బీమా పరిహారం అందించడమే పథకం ప్రధాన ఉద్దేశమన్నారు. కులం, ఆదాయం, ఏపీఎల్, బీపీఎల్ వంటి భేదాలు లేకుండా మార్గదర్శకాల ప్రకారం అర్హులను గుర్తించి నమోదు చేయాలని సూచించారు. బీమా పొందే వ్యక్తి వయస్సు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉండాలని, 1967 నవంబర్ 19 నుంచి 2008 నవంబర్ 18 మధ్య జన్మించిన వారు అర్హులని వివరించారు. కుటుంబ సభ్యులు తమలో ఒకరిని బీమాదారుడిగా ఎంపిక చేసుకోవచ్చని, నామినీలుగా ఒకరి కంటే ఎక్కువ మందిని ఎంపిక చేసి నిర్దిష్ట శాతాల్లో పరిహారం కేటాయించుకునే అవకాశం ఉందని తెలిపారు. మరోవైపు నమోదు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి శిబిరంలో కంప్యూటర్, ప్రింటర్, ఇంటర్నెట్, తాగునీరు, టెంట్, కుర్చీలతో పాటు హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన సూచించారు. ప్రతి శిబిరానికి ఒక బాధ్యతాయుతమైన అధికారిని, నాలుగు గ్రామ పంచాయతీలు లేదా నాలుగు వార్డులకు ఒక పర్యవేక్షణ అధికారిని నియమించాలని ఆదేశించారు. వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలన్నారు. రేషన్ కార్డుల ఆధారంగా అందుబాటులో ఉన్న ప్రీఫిల్డ్ సమాచారాన్ని వినియోగించుకొని దరఖాస్తులు నమోదు చేయాలని, రేషన్ కార్డులు లేని కుటుంబాల వివరాలను ప్రత్యేక దరఖాస్తుల ద్వారా సేకరించాలని సూచించారు. ఆధార్, మొబైల్ నంబర్, కుటుంబ సభ్యులు, నామినీల వివరాలను జాగ్రత్తగా పరిశీలించి నమోదు చేయాలని, వివరాలు ధ్రువీకరించిన తర్వాత బీమాదారుడి సంతకం తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈడీఎం సైదేశ్వరరావు ఆన్‌లైన్ దరఖాస్తు నమోదు విధానాన్ని అధికారులకు ప్రత్యక్షంగా వివరించారు. దరఖాస్తుల స్కానింగ్, బీమా సంస్థకు పంపడం, అసలు దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయాల్లో భద్రపరచడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలకు పథకంపై అవగాహన కల్పించేందుకు నవంబర్ 17, 18 తేదీల్లో మైక్ ప్రచారం, వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా, పత్రికల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని విద్యాచందన సూచించారు. సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రతి కుటుంబానికి సమాచారం చేరవేయాలన్నారు. అర్హులైన కుటుంబాలు నవంబర్ 19 నుంచి నిర్వహించే ప్రత్యేక శిబిరాలకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మొబైల్ నంబర్, కుటుంబ సభ్యుల వివరాలతో హాజరై నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కోరారు.

మృత్యుంజయ స్వామి ఆలయంలో కార్తీకమాస పూజలు

స్వామివారిని దర్శించుకున్న మల్లు నందిని

మధిర నవంబర్ 16 ప్రభాతవార్త



కార్తిక సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున భక్తులు మధిర పట్టణ శివారులో వేంచేసి ఉన్న శ్రీ మృత్యుంజయ స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పంచాంగ ప్రకారం అతి పవిత్రమైన రోజైన సోమవారం నాడు పెద్ద ఎత్తున భక్తులు తెల్లవారుజాము మూడు గంటల నుండి స్వామివారిని దర్శించుకొని రుద్రాభిషేకాలు నిర్వహించారు. మహిమాన్వితమైన మృత్యుంజయని ఆలయంగా ప్రసిద్ధి చెందిన ఈ ఆలయంలో మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క స్వామివారికి ప్రత్యేక అభిషేకాన్ని నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు ఆలయ మర్యాదలకు ఈవో ఎలపాటి రత్నాకర్ రెడ్డి సిబ్బంది అర్చకులు స్వాగతం పలికారు. కార్తీక మాస పర్వదిన రోజులలో భక్తులకు ప్రసాద వితరణకు సంబంధించి అవసరమైన వస్తువులను ఆమె ఆలయ ఈవోకు అప్పగించడం జరిగినట్లు తెలిపారు. ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా చేపడుతున్న చర్యల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తలుపుల వెంకటేశ్వర్లు ఆరు పల్లి విజయ్ కుమార్ కోనధని కుమార్ ఇది అనిల్ కుమార్ తన్నీరురామకృష్ణ కరివేదసుధాకర్ ఐలూరు రంగారెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో ఆకాశదీపం కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకొని ప్రతిరోజు ఆలయ ప్రాంగణంలో ఆకాశదీపం కార్యక్రమాన్ని సాయం సంధ్యా సమయంలో ఆలయ ప్రధాన అర్చకులు రాయప్రోలు వెంకట సత్యనారాయణ శర్మ అర్చకులు రాయప్రోలు ఫణి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున మహిళలు హాజరై స్వామి వారి ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అభివృద్ధి పనులు సజావుగా సాగాలంటే ఐక్యంగా పని చేయాలి : ఎమ్మెల్యే రాందాస్ నాయక్.

త్వరలో పార్టీలో చేరతాను. తోటకూరి పిచ్చయ్య.

కారేపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త



అభివృద్ధి పనులు సజావుగా సాగాలంటే గ్రామాలలోరాజకీయాలకతీతంగా ఐక్యంగా కలిసి పని చేయాలని ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రావులు అన్నారు. సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు తోటకూర పిచ్చయ్య ఇంటికి సోమవారం తేనేటి విందుకు వచ్చినారు.ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ గ్రామాలలో ఎన్నికల సమయంలోనే రాజకీయాలు తర్వాత నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని, త్వరలో ఈ గేటు కారేపల్లి కి చెందిన సీనియర్ జిల్లా నాయకులు తోటకూరి పిచ్చయ్య కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కాబోతున్నారు, అందుకు గేట్ కారేపల్లి పార్టీ నాయకులు కార్యకర్తలు మండల నాయకులు కార్యకర్తలు ఆయన సహాయ సహకారాలు తీసుకొని పార్టీ అభివృద్ధికి గ్రామం మండల అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. త్వరలో చీమల వారి గుడెం వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేసి ఆ లిఫ్ట్ ద్వారా మాదారం, రేగులగూడెం, గేటుగారేపల్లి, క మలాపురం గ్రామాల పరిధిలో ఉన్నటువంటి అన్ని చెరువులకి నీటి సౌకర్యం కలుగుతుంది ఆ నీటితో రైతులు పంటలు పండించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ ప్రజా ప్రభుత్వం ప్రతి రైతు రాజు కావాలని ఆలోచనతో పనిచేస్తుంది అని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎవరు ఆరాటపడి గ్రామాలలో గొడవలు పెట్టుకోవద్దు . ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతర ప్రక్రియ అర్హులైన అందరికీ తప్పక ఇండ్లు వస్తాయి ఇంకా రెండు విడుదలలో ఇండ్లు వచ్చే అవకాశం ఉంది మూడు, నాలుగు విడతలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇస్తాము అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇచ్చి ప్రజా ప్రభుత్వం ఎన్నికల టైం లో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని ఆయన తెలిపారు. త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరుతాను తోటకూరి పిచ్చయ్య. ప్రజా ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను చూసి త్వరలో మండలంలో నా అనే వారి అందరిని సమీకరించి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవుతాను, ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ సహాయ సహకారాలు తీసుకొని మా గ్రామం, మండలం, పార్టీ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భానోత్ రామ్మూర్తి, గుడిపూడి తిరుమలరావు సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీలు పగడాల మంజుల, బానోతు దేవలనాయక్, మాలోత్ శకుంతల, సర్పంచులు పూసం ఎల్లయ్య, వీసం మోతి వీరస్వామి, భానోత్ హిరాలాల్, ఆంగోత్ మత్, నాయకులు అడ్డగోడ ఐలయ్య, పెద్ద బోయిన ఉమా శంకర్, ఎండి అనీఫ్, గూగుల్లోతు భీముడు, మాలోతు కిషోర్, కడియాల సుధాకర్, సాయిన్ని తిరపతయ్య ,జక్కుల కుమార్, గుడిపూడి నరసయ్య, భూక్య చిట్టిబాబు, గ్రామస్తులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కార్తీకమాసం మొదటి సోమవారం ఆలయాలలో విశేష పూజలు

కామేపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త :



కామేపల్లి లో కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా స్థానిక శ్రీ గురు హరిహర మందిరంలో శివునికి విశేష పూజలు జరిపారు.తెల్లవారుజాము నుండి భక్తులు ఆలయాని కి చేరుకొని దీపాలు వెలిగించి శివునికి మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, పంచామృత అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించా రు.అదే విధంగా మండ లపరిధిలోని గ్రామాలలో వివిధ ఆలయాలలో భక్తులు దేవుని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ పూజా



కార్యక్రమంలో పూజారి రామకృష్ణ శాస్త్రి, భక్తులు పాల్గొన్నారు.

ఫయాజ్ అలీ మాతృమూర్తి మృతి...

సత్తుపల్లి నవంబర్ 16 ప్రభాతవా ర్త



సత్తుపల్లి మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుడు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ విజయకుమార్ కు అత్యంత సన్నిహితుడు ఫయాజ్ అలీ మాతృ మూర్తి సోమవారం మృతి చెందారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాష లు మున్సిపాలిటీ లోని తుమ్మూరు రామారావు రోడ్డు లోని వారిస్వగృహానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాలవేసినివాళులర్పించారు. పట్టణంలోని కాకర్లపల్లి రూట్లో నివాసముంటున్న ప్రముఖ వైద్యులు డాక్టర్ ఇమ్మడి ప్రసాద్ తండ్రి రంగయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి వారి స్వగ్రామానికి వెళ్లి రంగయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగా ఢ సానుభూతి తెలిపారు. వారు వెంట మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహనా కమల్ పాష, మాజీ ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, తదితరులు ఉన్నారు.



18న మధిరలో జిల్లాస్థాయి బాల బాలికల కబడ్డీ పోటీలు

మధిర నవంబర్ 16 ప్రభాతవార్త

ఈనెల 18న మధుర పట్టణంలోని టీవియం ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14 బాలబాలికల కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు ఫెడరేషన్ కార్యదర్శి వై.చిన్ని తెలిపారు.జిల్లాలోని 22 మండలాల నుండి ప్రతి మండలం నుండి బాలురు 10మంది బాలికల 10 మంది మొత్తం అన్ని మండలాలు కలిపి దాదాపుగా 500 మంది బాల బాలికలు వందమంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్ననున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ క్రీడలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ శ్రీహరి, టీవీఎం పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సత్యజిత్, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి వై.చిన్ని తెలిపారు.

ఎల్‌నినో పై రైతులకు ప్రజలకు అవగాహన కల్పించాలి తాగునీటి ఎద్దడి పై దృష్టి సారించాలి మండల పరిషత్ స్థాయి సమావేశంలో అధికారులు

మధిర నవంబర్ 16 ప్రభాతవార్త

ఎల్‌నినో ప్రభావంపై రైతులకు ప్రజలకు అవగాహన కల్పించాలని మండల పరిషత్ ప్రత్యేక అధికారి ఎం .గంగాధర్ అధికారులను సర్పంచ్లను కోరారు. సోమవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో 45 రోజుల అనంతరం స్థాయి సమావేశాన్ని ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులు గ్రామాల సర్పంచులు కార్యదర్శులు హాజరయ్యారు. దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ప్రభావం చూపుతున్న ఎల్నినో ప్రభావంతో ఏర్పడడానికి నీటి ఎద్దడి ప్రభావాన్ని ప్రజలకు రైతులకు వివరించాలని కోరారు భూగర్భ జలాలు అడుగంటుతున్న క్రమంలో నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు గ్రామాలలో రెండో పంటను సాధ్యమైనంతవరకు వేయకుండా రైతులు ఆలోచించాలని ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలో భాగంగా ప్రచారం చేస్తున్న గ్రామంలో అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రజల్లో అవగాహన కల్పించే చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో భాగంగా వివిధ విభాగాల పరిధిలో గ్రామాలలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఇతర సమస్యలపై పలువురు సర్పంచులు అధికారులను ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. గత సమావేశంలో గుర్తించిన సమస్యలు పురోగతిపై ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో వివరణ అడిగి తెలుసుకున్నారు.

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు..




. సత్తుపల్లి నవంబర్ 16 ప్రభాతవార్త

పవిత్ర కార్తిక సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి, ఏంసూరు, మండలాల్లోనే పలు గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుండి దేవాలయాలలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున హాజరై పూజలుచేశారు. ఈసందర్భంగా మహిళలు వేంసూరు శివాలయంలో స్వామికిఅభిషేకాలు,పూజలు నిర్వహించి ఆలయం పక్కనే ఉన్న పుట్టలో పాలు పోసి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొంతు విజయలక్ష్మి,కొప్పుల ధనలక్ష్మి,అఖిల,కొప్పుల కుమారి, మోరంపూడి రాణి,చల్లగుళ్ల నాగమణి,భారతి,రమ్య,జ్యోతి,రాధమ్మ,రజని ,గ్రామస్తులు,భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

వార్త

అర్హులందరికీ సంక్షేమ పథకాలు





ప్రజా పాలనలో ప్రతి హామీని అమలు చేస్తున్నాం

సీతారామ కెనాల్ ద్వారా ప్రతి ఎకరాకు గోదావరి జలం

చేయూత పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీలో...

వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 16:

మండల కేంద్రంలో చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. మండలంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితర అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఉచిత విద్యుత్ తదితర పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఆర్థికంగా బలంగా ఉన్న రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శించారు. ఆ అప్పులకు సంబంధించి ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతినెలా భారీగా వడ్డీలు చెల్లించాల్సి వస్తోందన్నారు. గతంలో ప్రభుత్వ ఉద్యోగులకు నెలనెలా సకాలంలో జీతాలు అందేవి కావని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతినెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతోందన్నారు. అంతేగాక గత ప్రభుత్వ హయాంలో పదేళ్లపాటు కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులు ఎదురుచూశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో జూలూరుపాడు మండలంలో 9,900 రేషన్ కార్డులు ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా 1,516 కార్డులు మంజూరు చేసిందన్నారు. ప్రస్తుతం మండలంలో మొత్తం 11,44అర్హులందరికీ సంక్షేమ పథకాలు 3 రేషన్ కార్డులు ఉన్నాయని, వీరందరికీ ప్రతి నెలా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గతంలో 3720 పెన్షన్లు ఉండగా తాజాగా 552 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు కాగా, అర్హులైన వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు మంజూరు పత్రాలు అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా చెరువుల్లో నీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎమ్మెల్యే తెలిపారు. రైతుల సమస్యను గుర్తించి సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువ నుంచి కాకర్ల ఎర్రచెరువు, గుండెపుడి మేడికుంట, కొత్తూరు శనగచెరువులకు గోదావరి జలాలను మళ్లించి సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. మండలంలోని ప్రధాన కాలువలు, ఉపకాలువల నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రతి ఎకరాకు గోదావరి జలాలను అందించడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. దీంతోపాటు మండలంలో మొదటి విడతలో 530 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, ఇప్పటికే సగానికి పైగా నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని తెలిపారు. ఐటీడీఏ ద్వారా మరో 208 ఇందిరమ్మ ఇళ్లతోపాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ త్వరలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయను న్నట్లు హామీ ఇచ్చారు. అంతకుముందు వివిధ శాఖల అధికారులతో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో 12 గ్రామ సమాఖ్య భవనా లకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ స్థల సేకరణలో జాప్యం కారణంగా కొన్ని భవనాల నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయని ఉద్యోగులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వారం రోజుల్లోగా ఆయా గ్రామాల్లో స్థలాలను గుర్తించి సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, పలువురు నాయకులతోపాటు తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో అజయ్, సూపరింటెండెంట్ రవి, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతి నిధులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సత్తుపల్లి మార్కెట్‌ని మోడల్ మార్కెట్‌గా అభివృద్ధి చేస్తా

రైతుల సంక్షేమానికి పెద్దపీట...మంత్రి తుమ్మల

సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న మంత్రి





సత్తుపల్లి, నవంబర్16 ప్రభాతవార్త

సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీని మోడల్ మార్కెట్ గా అభివృద్ధి చేయటానికి కృషి చేస్తామని,

సమగ్ర అభివృద్ధి, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీలో రూ. 10.80 కోట్ల అంచనాతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి సోమవారం మంత్రి తుమ్మలశంకుస్థాపన చేశారు. అనంతరం చల్లగుల్ల నరసింహారావు నూతన ఏఎంసి చైర్మన్ గా నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్స వంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,

గత 45 సంవత్స రాలుగా ప్రజల కష్టసుఖాల్లో, మంచిచెడుల్లో నిత్యం వెన్నంటి నిలబడి ప్రజలకోసం పనిచేశానని అన్నారు. ఏ రాజకీయ మార్పు వచ్చినా, ఏ పార్టీలో ఉన్నా ప్రజలు, నాయకులు తనను ఎప్పుడూ ఆదరించి ముందుకు నడిపించారని గుర్తుచేసుకున్నారు. ఎన్టీ రామారావు హయాంలో, అన్ని వర్గాలు, ఆరు మండలాలు కలిగిన ఉన్న సత్తుపల్లి నియోజకవర్గంలో తనకు అవకాశం దక్కడం అదృష్టమని తెలిపారు.

ఉమ్మడి రాష్ట్రంలో మొదలైన దేవాదుల, దుమ్ముగూడెం ప్రాజెక్టులు ఆగిపోయినా, తిరిగి సీతారామ ప్రాజెక్టు నియోజకవర్గానికి నీళ్ల తెచ్చామని తెలిపారు. సత్తుపల్లినియోజకవర్గంలోని బేతుపల్లిచెరువు ద్వారా ఇప్పటికే భూములకు నీరు అందించామని, రాబోయే సంక్రాంతి పండగ నాటికి వేశ్యాకాంతల చెరువుకు కూడా గోదావరి జలాలు అందిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీలో ఎన్జీటీ సమస్యలు పూర్తి చేసుకుని, మే నెలకల్లా మరిన్ని ప్రాంతాలకు గోదావరి జలాలు అందించేలా సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తామని అన్నారు.

కల్లూరుగూడెం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణంతో, ఈ ప్రాంతంలో 3 వేల ఎకరాలలో పామాయిల్ ప్లాంటేషన్ జరిగిందని, మరో 3 వేల ఎకరాలకు కూడా రైతులు ముందుకు వస్తున్నారని తెలిపారు. పామాయిల్ రైతులు నష్టపోకుండా శాశ్వత ప్రయోజనం చేకూరుస్తామని చెప్పారు. పామాయిల్ తో పాటు కోకో, మిరియాలు వంటి ఉద్యానవన పంటలను సాగు చేసి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు .

ఒక విమానాశ్రయం, భద్రాద్రి రాముడికి రైల్వే లైన్, అలాగే సత్తుపల్లి మీదుగా కోవూరు, కొండపల్లికి రోడ్లు రవాణా సౌకర్యాలు మెరుగుపరచడమే తన లక్ష్యమని మంత్రి తెలిపారు. ఖమ్మం మార్కెట్ మాదిరిగా సత్తుపల్లి మార్కెట్ ని కూడా మోడల్ మార్కెట్ గా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, పార్టీ విజయం కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ సముచిత రీతిలో గౌరవించుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, అందులో భాగంగానే సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చల్లగుల్ల నరసింహారావుకు బాధ్యతలు అప్పగించడం జరిగిందని అన్నారు. రాబోయే రెండేళ్ల కాలంలో నూతన పాలకవర్గం మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేసి రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతే రాజు అనే నినాదంతో ఆరు గ్యారెంటీలతో పాటు హామీ ఇవ్వని ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఉచిత బస్సు, గృహజ్యోతి ఉచిత కరెంటు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, వరి ధాన్యానికి బోనస్ వంటి చారిత్రాత్మక పథకాలు దేశంలో మరెక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే అమలవుతున్నాయని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను మంజూరు చేశామన్నారు.

నవంబర్ 19 నుంచి కొత్త పెన్షన్ల పంపిణీ ప్రారంభమవుతోందని, రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల మందికి, సత్తుపల్లి నియోజకవర్గంలో 4,700 మందికి ఒంటరి మహిళ, వితంతు, వికలాంగ, కల్లుగీత, చేనేత కార్మిక పెన్షన్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మొదటి విడతలో 3,500 ఇళ్లు ఇచ్చామని, రెండో విడతలో మరో 2,000 ఇళ్లు మంజూరు చేస్తున్నామని, మూడు, నాలుగు విడతల్లో అర్హులందరికీ ఇళ్లు అందుతాయని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ వాటిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ప్రతిపక్షాల విమర్శలను దీటుగా తిప్పికొడుతూ, మనం చేసిన అభివృద్ధిని గర్వంగా చెప్పుకోవాలని పిలుపునిచ్చారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు, రానున్న అసెంబ్లీ ఎన్నికలకు రెఫరెండం లాంటివని, గతంలో తీన్మార్ మల్లన్నను గెలిపించిన తరహాలోనే ఇప్పుడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే అన్నారు. తద్వారా నిరుద్యోగులు, ఉద్యోగస్తుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞత లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్, రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ రాహుల్ రాజ్, ఉప సంచాలకులు వి. పద్మావతి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఆర్. సంతోష్ కుమార్, మునిసిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ పాష, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గాదే చెన్నారావు, మాజీ ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, తమ్మినరవి, బొంతు వేణు, ప్రమాణస్వీకారం చేసిన నూతన ఏఎంసీ డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వివిధ ప్రాజెక్టుల పెండింగ్ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం జిల్లా భూసేకరణ నిర్వహణ వ్యవస్థపై రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్.



ఖమ్మం కలెక్టరేట్ నవంబర్ 16: (ప్రభాతవార్త)

జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ఖమ్మం జిల్లా భూసేకరణ నిర్వహణ వ్యవస్థ (ల్యాండ్ అక్విటేషన మేనేజ్మెంట్ సిస్టం) పై సంబంధిత రెవెన్యూ, ఇతర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులు, ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన భూసేకరణను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుందని, భూసేకరణకు అవసరమైన నిధులను ప్రభుత్వం క్రమం తప్పకుండా విడుదల చేస్తోందని, జాతీయ రహదారులు, రైల్వే లైన్ల అభివృద్ధి, తదితర ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ వివరాలను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి, అన్ని శాఖల వద్ద ఉన్న వివరాలను సమన్వయం చేయాలని సూచించారు. ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ అంశంపై ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు.

జాతీయ రహదారుల భూసేకరణ వేగవంతం చేయాలి:

ఖమ్మం జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి రైతులకు పెండింగ్ లో ఉన్న పరిహారం చెల్లింపులను త్వరితగతిన పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు.

క్షేత్ర స్థాయిలో అధికారులు రైతులతో చర్చలు, సంప్రదింపులు ప్రారంభించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో ప్రాథమిక సర్వే, ప్రజా ప్రకటన, ఎంజాయ్‌మెంట్ సర్వే, రైతులతో చర్చలు, అవార్డు జారీ, ఆర్బిట్రేషన్, భూముల స్వాధీనం వంటి ప్రతి దశకు సంబంధించిన వివరాలను ప్రాజెక్టుల వారీగా, భూముల విస్తీర్ణం వారీగా నమోదు చేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి డాష్‌బోర్డ్ లో భూసేకరణకు సంబంధించిన అన్ని వివరాలు అందుబాటు లో ఉన్నాయని, ముఖ్యమంత్రి స్వయంగా ప్రా జెక్టుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని అధికా రులు దృష్టిలో ఉంచుకొని భూసేకరణ ప్రక్రియ లో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు.

అభివృద్ధి పనులను పూర్తి చేసి వాటి ఫలాలను ప్రజలకు అందించడంలో భూసేకరణ అత్యంత కీలకమని, అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయం తో పనిచేస్తూ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ సిఇ వాసంతి, ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, ఖమ్మం ఆర్డీఓ ఎన్.శ్రీనివాస్, పిఆర్ ఇఇ మహేష్ బాబు, తహసీల్దార్లు, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, జాతీయ రహదారులు, రైల్వేలు, ఇరిగేషన్, మున్సిపల్ శాఖలకు చెందిన అధికారులు, సంబంధిత శాఖల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కుక్కను కట్టేయమన్నందుకు దాడి.. ఒకరికి మూడు నెలల జైలు

మరొకరికి రూ.వెయ్యి జరిమానా విధించిన న్యాయస్థానం

ఖమ్మం న్యాయవి భాగం, ప్రభాతవార్త:

గాయపరిచిన కేసులో ఇద్దరు నిందితులకు ఖమ్మం సంచార ప్రత్యేక న్యాయస్థానం శిక్ష విధించింది. నేలకొండపల్లి మండలం కోనాయిగూడెం గ్రామానికి చెందిన బిందె వెంకన్నకు మూడు నెలల జైలు శిక్షతోపాటు రూ.5 వేల జరిమానా, బిందె అగ్నెష్‌కు రూ.వెయ్యి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి బి. నాగలక్ష్మి సోమవారం తీర్పు వెలువరించారు.

కేసు వివరాల ప్రకారం.. 2019 ఏప్రిల్ 7న అదే గ్రామానికి చెందిన బోయిన రామారావు మోటార్ సైకిల్‌పై పనిమీద బయటకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా, బిందె వెంకన్న పెంపుడు కుక్క ఆయన వాహనం వెంటపడి కరిచేందుకు ప్రయత్నించింది. దాని నుంచి తప్పించుకుని ఇంటికి చేరుకున్న రామారావు అనంతరం వెంకన్న ఇంటి వద్దకు వెళ్లి కుక్కను కట్టేయాలని సూచించారు. దీంతో ఆగ్రహించిన నిందితులు రామారావును అసభ్య పదజాలంతో దూషించి, కర్రతో దాడి చేసి గాయపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం న్యాయస్థానంలో ఛార్జిషీట్ దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పై విధంగా శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీఓ ఎల్. కిషన్ వాదనలు వినిపించారు.

పెద్దబజార్ కేంద్రంగా బెల్లం విక్రయాల దందా!

కొత్తగూడెం నుంచి జిల్లాలోని పలు ప్రాంతాలకు బెల్లం సరఫరా?

ఆంధ్రా నుంచి భారీగా బెల్లం అక్రమ రవాణా జరుగుతోందనే ఆరోపణలు

నాటుసారా తయారీకి బెల్లం వినియోగిస్తున్నారనే అనుమానాలు

బెల్లం వ్యాపారాలపై అధికారుల నిఘా ఏది?

మామూళ్ల ఆరోపణలపై విచారణ జరపాలని ప్రజల డిమాండ్

ఐదారు నెలల్లో 1,000 కిలోల బెల్లం సీజ్ చేశాం: ఎక్సైజ్ సూపరింటెండెంట్





కొత్తగూడెం, నవంబర్ 16 (ప్రభాతవార్త):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పెద్దబజార్ బెల్లం విక్రయాలకు ప్రధాన కేంద్రంగా మారుతోందా? సాధారణ వ్యాపారం ముసుగులో భారీగా బెల్లం విక్రయాలు సాగుతున్నాయనే ఆరోపణలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. పెద్దబజార్ కేంద్రంగా బెల్లం కొనుగోళ్లు, విక్రయాలు జోరుగా సాగుతున్నాయని, ఇక్కడి నుంచి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు బెల్లం సరఫరా అవుతోందనే ప్రచారం స్థానికంగా వినిపిస్తోంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి బెల్లం జిల్లాకు చేరుతున్నట్లు ఆరోపణలు ఉండటంతో ఈ వ్యాపార వ్యవహారాలపై ఎక్సైజ్ శాఖ నిఘా పెట్టాల్సిన అవసరం ఏర్పడింది.

పెద్దబజార్‌లో బెల్లం విక్రయాల జోరు!

కొత్తగూడెం పెద్దబజార్‌లో బెల్లం వ్యాపారం జోరుగా సాగుతోంది. ఇతర ప్రాంతాల నుంచి బెల్లం కొనుగోలు చేసి ఇక్కడ విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ విక్రయాల్లో ఎంతమేర సాధారణ వినియోగానికి వెళ్తోంది? ఎంతమేర నాటుసారా తయారీకి వినియోగించే అవకాశం ఉంది? అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. బెల్లం కొనుగోళ్లు, విక్రయాల పరిమాణం, సరఫరా అవుతున్న ప్రాంతాలు, కొనుగోలుదారుల వివరాలను అధికారులు పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

ఆంధ్రా నుంచి బెల్లం.. పెద్దబజార్‌కు సరఫరా?

ఆంధ్రప్రదేశ్ నుంచి జిల్లాకు బెల్లం భారీగా తరలివస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రవాణా మార్గాలు, సరఫరాదారులు, వ్యాపార లావాదేవీలపై సంబంధిత శాఖలు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. బెల్లం విక్రయాలకు సంబంధించిన నిల్వలు, కొనుగోలు బిల్లులు, సరఫరా వివరాలను తనిఖీ చేస్తే అక్రమాలు ఏమైనా జరుగుతున్నాయా అన్నది తేలనుంది. సాధారణ వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా, నిబంధనలకు విరుద్ధంగా జరిగే విక్రయాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బెల్లం విక్రయాలపై నిఘా ఏది?

నాటుసారా తయారీలో బెల్లం వినియోగం జరుగుతున్న నేపథ్యంలో బెల్లం విక్రయాలపై ఎక్సైజ్ శాఖ ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది. కేవలం నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు చేయడమే కాకుండా, అవసరానికి మించి బెల్లం కొనుగోలు చేస్తున్నవారు, సరఫరా చేస్తున్నవారి వివరాలను కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పెద్దబజార్‌లో సాగుతున్న బెల్లం విక్రయాల వ్యవహారంపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

మామూళ్ల ఆరోపణలు.. విచారణ జరగాలి!

బెల్లం విక్రయాల వ్యవహారంలో కొందరు వ్యాపారులు అధికారులతో మామూళ్ల సంబంధాలు కొనసాగిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి ఎలాంటి అధికారిక నిర్ధారణ లేదు. ఆరోపణల్లో వాస్తవమెం? వ్యాపారుల నుంచి సరఫరా అవుతున్న బెల్లం ఎక్కడికి వెళ్తోంది? నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరుగుతున్నాయా? అనే కోణాల్లో ఉన్నతాధికారులు విచారణ జరిపితే వాస్తవాలు బయటపడే అవకాశం ఉంది.

ఐదారు నెలల్లో 1,000 కిలోల బెల్లం సీజ్ చేశాం: ఎక్సైజ్ సూపరింటెండెంట్

ఈ విషయంపై కొత్తగూడెం ఎక్సైజ్ సూపరింటెండెంట్‌ను వివరణ కోరగా.. జిల్లాలోని పలు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో బెల్లం విక్రయాలను చాలావరకు అదుపు చేయగలిగామని తెలిపారు. అయితే కొత్తగూడెంలో మాత్రం బెల్లం విక్రయాలు జోరుగా సాగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో కొత్తగూడెం పరిధిలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నూతన సీఐ బాధ్యతలు చేపట్టిన తర్వాత గడిచిన ఐదారు నెలల్లో సుమారు 1,000 కిలోల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఎక్సైజ్ శాఖ సిబ్బందిలో ఎవరైనా లంచాలకు అలవాటు పడి అక్రమాలకు పాల్పడినట్లు తేలితే వారిని సస్పెండ్ చేస్తామని స్పష్టం చేశారు. బెల్లం అక్రమ విక్రయాలను అరికట్టేందుకు వీలైనంత త్వరలో గట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వ్యాపారమా.. అక్రమాలకు ఆసరానా?

బెల్లం విక్రయాలు సాధారణ వ్యాపారంలో భాగమే అయినప్పటికీ, వాటి మాటున నిబంధనలకు విరుద్ధమైన కార్యకలాపాలు సాగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. ముఖ్యంగా కొత్తగూడెం పెద్దబజార్ కేంద్రంగా జరుగుతున్న బెల్లం విక్రయాలపై సమగ్ర పరిశీలన చేపట్టాలి. వ్యాపారుల నిల్వలు, కొనుగోళ్లు, విక్రయాల వివరాలను తనిఖీ చేసి అక్రమాలు గుర్తిస్తే చర్యలు తీసుకోవాలి. ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రకటించిన ప్రత్యేక నిఘా క్షేత్రస్థాయిలో ఎంతవరకు అమలవుతుందో వేచి చూడాలి.

సింగరేణి బీసీ ఉద్యోగులకు ప్రత్యేక క్వార్టర్ కేటాయించాలి



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 16 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో బీసీ ఉద్యోగుల సంఘం కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించుకునేందుకు ప్రత్యేక క్వార్టర్ కేటాయించాలని కోరుతూ సంఘం ప్రతినిధి బృందం సోమవారం ఏరియా జీ ఎం దుర్గం రామచందర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు, సమావేశాలు నిర్వహించుకునేందుకు, సంఘం అభివృద్ధి కార్యకలాపాలకు ప్రత్యేక కార్యాలయం ఎంతో అవసరమని జీఎం దృష్టికి తీసుకెళ్లారు. బీసీ ఉద్యోగులందరికీ ఒక వేదికగా నిలిచేలా తక్షణమే క్వార్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ లైజన్ ఆఫీసర్ శ్రీనివాసచారి, పీకేఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్, ఏరియా బ్రాంచ్ కమిటీ సభ్యులు, తదితర బీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీఏలో చేర్చొద్దు

నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు

ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు వినతి

జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 16:

బీసీ రిజర్వేషన్ల వర్గీకరణలో ముదిరాజ్ కులస్తులను బీసీడీ నుంచి బీసీ ఏలోకి మార్చే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. సోమవారం జూలూరుపాడు మండల కేంద్రంలోని ఆర్కే ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యేను కలిసి తమ అభ్యంతరాలను వివరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం బీసీడీ కేటగిరీలో ఉన్న నాయి బ్రాహ్మణ కులస్తులు విద్య, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాల్లో రిజర్వేషన్ల ఆధారంగా అవకాశాలు పొందుతున్నారని తెలిపారు. ఇప్పటికే సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన పలు కులాలు బీసీడీ కేటగిరీలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ముదిరాజ్ కులాన్ని



బీసీడీ నుంచి బీసీఏలో చేర్చడం వల్ల ఆయా వర్గాల మధ్య రిజర్వేషన్ ప్రయోజనాల పంపిణీపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ వర్గాల్లోని ప్రతి కులానికి జనాభా, సామాజిక, విద్యా, ఆర్థిక వెనుకబాటుతనాన్ని పరిగణనలోకి తీసుకొని న్యాయం చేయాలని కోరారు. ఒక కులానికి ప్రయోజనం కల్పించే క్రమంలో ఇప్పటికే వెనుకబడిన ఇతర కులాల హక్కులు, అవకాశాలకు విఘాతం కలగకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ కులానికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ స్పందిస్తూ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, తన వంతుగా న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా వైరా నియోజకవర్గ స్థాయిలో నాయి బ్రాహ్మణుల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, ఆ కార్యక్రమానికి తాను స్వయంగా హాజరవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు కడియాల సత్యనారాయణ, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు కుదురుపాక నిర్మల, జిల్లా నాయకులు కొలిపాక వెంకటేశ్వర్లు, డివిజన్ నాయకులు వల్లోజి రమేష్, వైరా నియోజకవర్గ ఇన్‌చార్జి మాడుగుల నాగరాజు, జూలూరుపాడు మండల అధ్యక్షుడు కడియాల శ్రీను, కడియాల నాగేశ్వరరావు, ముదునూరు బుచ్చిబాబు, శేషాద్రి రాములు, కడియాల హరీష్, వల్లోజి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు చేయూతనివ్వడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

దామరచర్లలో నూతన పెన్షన్ లబ్ధిదారులకు అర్హత పత్రాలు అందజేత



చంద్రుగొండ ప్రభాతవార్త

దామరచర్ల గ్రామంలోని సోమవారం నిర్వహించిన నూతన చేయూత పెన్షన్ల కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నూతనంగా పెన్షన్ కు అర్హత పొందిన లబ్ధిదారులకు అర్హత కాఫీలను అందజేశారు . అనంతరం మాట్లాడుతూ వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు తలసేమియా వ్యాధిగ్రస్తులు ఆర్థిక ఇబ్బందులతో బాధపడకుండా ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు ఇకనుంచి ప్రతి నెలా అందే పెన్షన్ వారి కుటుంబ అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని చెప్పారు కొత్తగా పెన్షన్ అర్హత పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు తమకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందే అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే కి కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్‌రెడ్డి కి శి , ధనసరి సీతక్క (అనసూయ) కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పొదిలి జ్యోతి మాలోత్ బోజ్యా నాయక్ తుమ్మలపల్లి సురేష్ సారేపల్లి శేఖర్ బెన్నీ నాగరాజు అనుబంధ సంఘాల నాయకులు, ఎంపీడీవో బి అశోక్ , తాసిల్దార్ జగదీశ్వర ప్రసాద్ మండల అధికారులు, గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, చేయూత పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు

ప్రమాదాల భయం.. దుమ్ము ధూళితో ఇక్కట్లు..

రోడ్డెక్కిన కంపగూడెం గ్రామస్తులు! .. భారీ వాహనాల రాకపోకలు నిలిపివేయాలని రెండు గంటలపాటు రాస్తారోకో .. బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ .. రోడ్డుపై భారీగా నిలిచిపోయిన వాహనాలు .. ఎమ్మెల్యే హామీతో ఆందోళన విరమణ..

ములకలపల్లి, నవంబర్ 16 (ప్రభాతవార్త):

భారీ వాహనాల రాకపోకలు.. దుమ్ము, ధూళితో ఇబ్బందులు.. ప్రమాదాల భయంతో బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్న కంపగూడెం గ్రామస్తులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్డెక్కారు. గ్రామం మీదుగా



భారీ వాహనాల రాకపోకలను తక్షణమే నిలివేయాలని, దెబ్బతిన్న బీటీ రహదారికి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం ప్రధాన రహదారిపై సుమారు రెండు గంటలపాటు రాస్తారోకో నిర్వహించారు. దీంతో రహదారికి ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. ఎమ్మెల్యే హామీతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.ఈ సందర్భంగా సీపీఎం మండల నాయకుడు నిమ్మల మధు మాట్లాడుతూ.. భారీ వాహనాల రాకపోకలతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో ప్రజలు జీవిస్తున్నారని, వాహనాల రాకపోకల కారణంగా ఇళ్లలోకి దుమ్ము, ధూళి చేరి అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాజుపేట శివారులోని పాములేరు వాగుపై రూ.60 లక్షలతో నిర్మించిన డైవర్షన్ రహదారి ఇటీవల తుఫాను ప్రభావంతో కోతకు గురై కొట్టుకుపోయిందని తెలిపారు. దీంతో వాహనాలను కంపగూడెం మీదుగా మళ్లించడంతో ఇరుకైన బీటీ రహదారి భారీ వాహనాల రాకపోకలకు దెబ్బతిని గుంతలమయంగా మారిందని పేర్కొన్నారు. తక్షణమే పాములేరు వాగు డైవర్షన్ రహదారికి మరమ్మతులు చేపట్టాలని, కంపగూడెంలో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రామస్తులకు ఎమ్మెల్యే గతంలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు.రాస్తారోకోతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటంతో ఎస్సై మధుప్రసాద్ తన సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. గ్రామస్తులతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దారు. అనంతరం నిలిచిపోయిన వాహనాల రాకపోకలను పునరుద్ధరించి, వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకునేలా చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గుర్రం రాము, సున్నం గోపయ్య, కరుణాకర్, వార్డు సభ్యులు సడియం చిట్టెమ్మ, సున్నం సునీత, గడ్డం వెంకటేశ్వర్లు, సున్నం రమాదేవి, వినయ, ఊకె మహేశ్వరి, వెలకం ఈశ్వరి, గుర్రం సత్యవేణి, ఊకె ఆదిలక్ష్మి, యాకూబ్ పాషా, గుర్రం బాలాజీ, సంపత్, సున్నం శ్రీను, పూనెం రామకృష్ణ, ఊకె కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 16:

మణుగూరు మండల పరిధిలోని కట్టు మల్లారం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలో సోమవారం 30 మంది విద్యార్థులకు గ్రామ సర్పంచ్ జగడి ప్రసాద్ ప్రభుత్వ యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సత్యదేవి మాట్లాడుతూ.. ఏకరూప దుస్తుల వల్ల విద్యార్థులలో సమానత్వ భావన పెంపొందడంతో పాటు, తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండ్రు శీను, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలి

మణుగూరు ఏరియా టి.బి.జి.కె.యస్. వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 16:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని కె.సి.హెచ్.పి. కార్మికుల సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఏరియా టి.బి.జి.కె.యస్. వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం కె.సి.హెచ్.పి.లోని వివిధ విభాగాలను సందర్శించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉత్పత్తి లక్ష్యాలకు అనుగుణంగా పనిముట్లు, పరికరాలను సకాలంలో అందుబాటులో ఉంచాలని కోరారు. డస్ట్ నియంత్రణకు చర్యలు తీసుకుని, కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. క్వాలిటీ సెక్షన్‌లో కార్మికుల సంఖ్యకు తగినట్లుగా పే డేలు, పి.హెచ్.డి.లను పెంచి పని ఒత్తిడి తగ్గించాలని సూచించారు. ఖాళీగా ఉన్న కేటగిరీ పోస్టులను యాక్టింగ్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు వెంటనే సర్క్యులర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పీక శంకర్, అంబటి శ్రీనివాస్, గుగులోత్ రమేష్ నాయక్, కళ్యాణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆపన్నహస్తం

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్16 :

మణుగూరు మండలం లోని వలస ఆదివాసీ గ్రామమైన బుడుగులలో ఇటీవల రాంబాబు, సునీత దంపతులు ఆత్మహత్య చేసుకోవడంతో అనాథలైన వారి చిన్నారులకు భారతి ఫౌండేషన్ ఆపన్నహస్తం అందించింది.



అనారోగ్యంతో బాధపడుతున్న ఆ చిన్నారులకు సోమవారం పట్టణంలోని ప్రముఖ వైద్యులు బుడగ రామకృష్ణ వద్ద వైద్య, రక్త పరీక్షలు చేయించారు. పిల్లలకు మలేరియాతో పాటు రక్తహీనత ఉన్నట్లు నిర్ధారణ కావడంతో, ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవసరమైన మందులు అందజేశారు.అనంతరం చిన్నారులను సంరక్షిస్తున్న రాంబాబు సోదరి లక్ష్మి, గ్రామస్తుడు లక్ష్మణ్‌లకు పిల్లలకు అవసరమైన దుస్తులు, దుప్పట్లు, చెప్పులతో పాటు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఆపద సమయంలో ఆదుకున్న ఫౌండేషన్ ప్రతినిధులకు బుడగుల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయుల వ్యవహారంలో విద్యాశాఖ తీరుపై నిరసన..

18న విద్యాసంస్థల బంద్

ఇల్లందు అర్బన్, నవంబర్ 16, ప్రభాతవార్త

:విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడంలో విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. ఈ వైఖరిని నిరసిస్తూ నవంబర్ 18న ఇల్లందు మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ బంద్‌ను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ నాయకులు జె. గణేష్, గంగాధర గణేష్ కోరారు.సోమవారం ప్రజాపంథా కార్యాలయంలో పీడీఎస్‌యూ రెండు సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యుల సమావేశం పట్టణ నాయకుడు ఆయుష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మర్రిగూడెం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు రమేష్ విధులకు గైర్హాజరై జీతభత్యాలు పొందుతూ విద్యార్థులకు చదువు చెప్పలేదని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ఐదుగురు ఎంఈఓలతో



విచారణ జరిపించిన అధికారులు నవంబర్ 5న సస్పెన్షన్ విధించారని, అయితే వారం రోజులకే సస్పెన్షన్ ఎత్తివేసి ఇంటి సమీపంలోని పాఠశాలకు పోస్టింగ్ కల్పించడం అనుమానాలకు తావిస్తోందన్నారు.మరో ఉపాధ్యాయుడు వెంకట్రాములు విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నప్పటికీ, ఆయనపై చర్యలు తీసుకోవడంలో అధికారులు జాప్యం చేస్తున్నారని విమర్శించారు. ఇద్దరు ఉపాధ్యాయుల వ్యవహారాల్లోనూ ఎంఈఓ స్థాయి నుంచి డీఈఓ స్థాయి వరకు అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అధికారులకు ముడుపులు అందుతున్నాయంటూ ప్రచారం జరుగుతోందని, ఈ ఆరోపణలపై కూడా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.వెంకట్రాములుపై విచారణకు వచ్చిన అధికారి నామమాత్రంగా విచారణ నిర్వహించారని నాయకులు ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తుకు భంగం కలిగించేలా వ్యవహరించే ఉపాధ్యాయులపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ అధికారాలను పారదర్శకంగా వినియోగించాలని సూచించారు.విద్యాశాఖ అధికారుల వైఫల్యాలను నిరసిస్తూ నవంబర్ 18న చేపట్టనున్న విద్యాసంస్థల బంద్‌కు ప్రజలు, ప్రజాస్వామికవాదులు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ నాయకులు శ్రావణి, హేమచంద్ర, రోహిత్, నాగచైతన్య, లక్ష్మీనరసింహ, అస్లాం, విష్ణు, కార్తీక్, జస్వంత్, గౌతమ్, మరో వర్గం నాయకులు నాగేంద్రబాబు, ప్రశాంత్ పాల్గొన్నారు.

మండల అభివృద్ధిపై కలిసి ముందుకు సాగుదాం : ఎమ్మెల్యే పాయం

పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు.

గుండాల, నవంబర్ 16 ప్రభాతవార్త :

ఈ మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన గుండాల మండలాన్ని మైదాన ప్రాంతాలకు ధీటుగా అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే తన లక్ష్యమని దింట్లో అధికారులు పార్టీ కార్యకర్తలు కలిసి ముందుకు సాగాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. మండలంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సాయన పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఘనాపురం, ఎలగలగడ్డ, కొమ్ముగూడెం గ్రామాలలో సుమారు 15 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. సాయనపల్లి గ్రామపంచాయతీ కేంద్రంలో 3.30 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించబోయే విద్యుత్ ఉప కేంద్రాన్ని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లో వోల్టేజ్ సమస్యను అధికమించేందుకు ప్రభుత్వం



సిద్ధంగా ఉందని అన్నారు. మండలంలో సాయినపల్లి సబ్ స్టేషన్ నిర్మాణంతోపాటు ముత్తాపురం కాచినపల్లి గ్రామాల్లో సబ్స్టేషన్ల నిర్మాణం త్వరలో ప్రారంభం అవుతుందని అన్నారు. అనంతరం గుండాల రైతు వేదికలో చేయూత పింఛన్ల ధ్రువపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా వివిధ పార్టీల నుండి సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండవలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పొంబోయిన ముత్తయ్య, జిల్లా కార్యదర్శి ఎస్కే ఖదీర్, సాయనపల్లి సర్పంచ్ కల్తి కృష్ణవేణి, రోళగడ్డ సర్పంచ్ భూక్య మంగమ్మ, పడుగొనిగూడెం సర్పంచ్ ఈసం సంజీవరావు, శెంబునిగూడెం



సర్పంచ్ ఈసం సుమలత, శెట్టుపల్లి సర్పంచ్ ఢిల్లీ వసంతరావు, దామరతోగు సర్పంచ్ కల్తి కృష్ణారావు, ఉప సర్పంచ్ కొమరం రమేష్, మండల నాయకులు మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, వాంకుదోత్ బీకోజీ, వాంకుదోత్ రమేష్, బోడ వెంకట్రామ్, జోగ రమేష్, పాయం గణేష్, మోకాళ్ళ శంకర్, అబ్దుల్ నభి, కాసీం, పూనెం లక్ష్మి, జాటోత్ వీరన్న, ఈసం చంద్రయ్య, కీసరి సాగర్, జోసఫ్, వాజీద్ పాషా, ఇస్రార్, పల్లపు రాజేష్, బొంగు చంద్రశేఖర్, ఇస్లావత్ మోహన్, నూనావత్ రవి, బానోత్ నరేందర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. పాయం పర్యటన నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గుండాల సీఐ తిరుపతి ఎస్ఐ శ్రావణ్ కుమార్ ప్రత్యేక బలగాలతో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

మొక్కజొన్న రైతులకు పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

ఇల్లందు, నవంబర్ 16, ప్రభాతవార్త:

మొక్కజొన్న కొనుగోళ్ల సందర్భంగా రైతులు సొంతంగా కొనుగోలు చేసిన గోనె సంచుల ఖర్చుతో పాటు, పంటను కొనుగోలు కేంద్రాల నుంచి ఇల్లం దుకు తరలించిన రవాణా చార్జీలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాల మాస్ లైన్, అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్) నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఇల్లందు మండలంలోని కొమరారం, రేపల్లెవాడ కొనుగోలు కేంద్రాల ద్వారా మొక్కజొన్న విక్రయించిన రైతులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు ఇప్పటికీ అందలేదని పేర్కొన్నారు. గోనె సంచుల కొరత కారణంగా రైతులే సొంతంగా సంచులు కొనుగోలు చేసుకోవాలని, వాటి ఖర్చుతో పాటు రవాణా చార్జీలు చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో రైతులు అప్పులు చేసి మరీ ఖర్చులు భరించారని తెలిపారు. అయితే నేటికీ గోనె



సంచుల డబ్బులు, రవాణా చార్జీలు చెల్లించక పోగా, ఒక్కో రైతుకు రూ.5 వేల నుంచి రూ.20 వేల వరకు చెల్లింపుల్లో కోతలు విధించారని ఆరోపించారు. బకాయిల కోసం రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో సోమవారం మాస్ లైన్, అఖిలభారత ఐక్య రైతు సంఘం ఇల్లందు మండల కమిటీల ఆధ్వర్యంలో రైతులు ప్రజావాణిలో తమకు రావాల్సిన బకాయిల వివరాలను ఆధారాలతో సహా అధికారులకు సమర్పించారు. మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నాయిని రాజు, ఏఐయూకేఎస్ జిల్లా అధ్యక్షుడు బుర్ర వెంకన్న, మాస్ లైన్ జిల్లా నాయకులు బానోతు రాంసింగ్, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు వై. సావిత్రి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఆవుల కిరణ్, ఏఐయూకేఎస్ మండల కార్యదర్శి బండారి సత్యం మాట్లాడుతూ రైతులకు చెల్లించాల్సిన బకాయిలను నిలిపివేయడం వారిని మోసం చేయడమేనని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గోనె సంచుల ఖర్చులు, రవాణా చార్జీలతో పాటు పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటాలు కొనసాగిస్తామని, ప్రభుత్వం స్పందించకపోతే మాస్ లైన్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాస్ లైన్ నాయకులు ఇస్లావత్ కోటేష్, భూక్య పాషా, కుంజ సమ్మయ్య, అజ్మీర సక్రాం, చందావత్ బాలు, కోడి కృష్ణ, అజ్మీర రాంజీ, భూక్య బద్రు తదితరులు పాల్గొన్నారు.



ఇల్లందును కరువు మండలంగా ప్రకటించాలి: టీడీపీ డిమాండ్



ఇల్లందు అర్బన్, నవంబర్ 16, ప్రభాతవార్త :

ఇల్లెందు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడంతో పాటు, జీవో నంబర్ 76 ప్రకారం సింగరేణి ప్రాంతాల్లోని నివాసాలకు రెగ్యులరైజేషన్ చేసి పట్టాలు మంజూరు చేయాలని టీడీపీ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ, విజయలక్ష్మి నగర్ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం ఇల్లందు మండల కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఈ మేరకు వినతిపత్రం అందించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయని, తాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు మంజూరు చేయాలని, గతంలో మంజూరై మధ్యలో నిలిచిపోయిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను సైతం రెండో విడతలో చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ ఉపాధ్యక్షులు దాసరి గోపాలకృష్ణ, గోగేలా రాజేష్, ముక్కు శ్రీవేద్, దేవరకొండ నవీన్, శ్యామ్, రత్నాకర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



ఇల్లెందు అర్బన్, నవంబర్ 16, ప్రభాతవార్త

:సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) విధానాన్ని తక్షణమే రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని ఇల్లెందు మండల ఉపాధ్యాయ సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక కొత్త బస్టాండ్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించి, తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2004 నుంచి అమల్లోకి వచ్చిన సీపీఎస్ విధానం ఉద్యోగుల భవిష్యత్తుకు భద్రత లేకుండా చేసిందని, షేర్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో ఉద్యోగులకు ఆశించిన ప్రయోజనాలు అందడం లేదని పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు కభాకుల రవి, భాగ్యరావు, బాలు, జయరాజు, జి. రాజు, వి. శ్రీనివాస్, ఏ. రమేష్, రాజారత్నం, సర్వేశ్వరరావు, ఏ. రాంబాబు, అజార్, యాకరాజుతో పాటు మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వడ్డెరంగాపురంలో పోలీసుల కార్డన్ సెర్చ్

91 గృహాల్లో పోలీస్‌ల సోదారు

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు, పాల్వంచ సబ్‌డివిజనల్ పోలీస్ ఆఫీసర్ సతీష్ కుమార్ సూచనలతో అశ్వారావుపేట మండలంలోని వడ్డెరంగాపురం గ్రామంలో పోలీసులు సోమవారం భారీ 'కార్డన్ అండ్ సెర్చ్' నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా గ్రామంలోని మొత్తం 91 ఇళ్లను పోలీసులు సోదా చేశారు. అనంతరం గ్రామంలో ఉన్న 83 ద్విచక్ర వాహనాలు, 11 ఆటోలు, 06 ట్రాక్టర్ల పత్రాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని 15 ద్విచక్ర వాహనాలకు అక్కడికక్కడే జరిమానాలు విధించి వసూలు చేయగా, ఎలాంటి ధ్రువపత్రాలు చూపించని 05 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. రాబోయే కొత్త సంవత్సరం, సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని ఎవరైనా కోడిపందాలు, పేకాట శిబిరాలు నిర్వహించినా లేదా వాటిలో పాల్గొన్నా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. గంజాయి అక్రమ రవాణా, వినియోగాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తామని స్పష్టం చేశారు. సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా ఉండాలని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని, మండలంలోని అన్ని గ్రామాల్లో నిత్యం ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. అనంతరం గ్రామస్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సీఐ నాగరాజు రెడ్డి, అశ్వారావుపేట ఎస్‌హెచ్ఓ సాయి కిషోర్ రెడ్డి, అదనపు ఎసఐ దేవ్ సింగ్, దమ్మపేట అదనపు ఎసఐ బాలస్వామి, అశ్వారావుపేట సర్కిల్ పోలీస్ సిబ్బందితో పాటు వడ్డెరంగాపురం సర్పంచ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త:



అశ్వారావుపేట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. స్థానిక ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులు స్వీకరించగా, ఈ కార్యక్రమంలో మొత్తం 02 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. శాఖల వారీగా అందిన దరఖాస్తులు పరిశీలిస్తే రెవెన్యూ శాఖకు చెందిన 2 దరఖాస్తులు వచ్చాయి. ప్రజల నుంచి అందిన ఈ దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక సోమవారం పూజలు

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (నవంబర్ 16)



కార్తీక మాసం సోమవారం పురస్కరించుకొని దుమ్ముగూడెం మండలంలో పలు దేవాలయాల్లో భక్తులు పోటెత్తారు ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల నరసాపురం గ్రామంలో ఉన్న చిన్న అరుణాచల క్షేత్రం దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీ ఆత్మా రామచంద్రస్వామి వారి దేవాలయం గోదావరి ప్రాంతంలో ఉన్న నందీశ్వర ఆలయం శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయం లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న శ్రీ దాసాంజనేయస్వామి వారి దేవాలయం నడికుడి అడ్డరోడ్డు కాడ ఉన్న కాళికామాత దేవాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్తీకమాసం సందర్భంగా తెల్లవారుజామునే అనేకమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి దేవాలయాలను సందర్శించి పూజలు నిర్వహించారు

అక్రమంగా అల్లివేర్లు దాచి ఉంచిన వారికి జరిమానా

పంచనామా నిర్వహించి అల్లివేర్లు

స్వాధీన పరుచుకున్న ఫారెస్ట్ అధికారులు

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (నవంబర్ 16)

చత్తీస్గడ్ రాష్ట్రంలో వాగులు వంకలు వద్ద సహజ సిద్ధంగా ఉండే అటవీ సంపద అల్లివేర్లును దుమ్ముగూడెం మండలం ములకపాడు కాటాయిగూడెం గ్రామాల మధ్యలో ఒక షాపింగ్ కాంప్లెక్స్ లో రెండు షట్టర్లలో అక్రమంగా నిల్వ ఉంచగా ఇటీవల అటవీశాఖ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు పట్టుకున్న అల్లివేర్లను దుమ్ముగూడెం ఎఫ్ఆర్ఓ కమల ఇద్దరు పంచులతో పంచనామా నిర్వహించి స్వాధీన పరుచుకున్నారు అల్లి కొమ్మలు 5,336 కేజీలు ఉండగా అల్లివేర్లు 1,108 కేజీలు ఉన్నాయి దీంతో అక్రమంగా దాచి ఉంచిన ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు చేసి జరిమానా విధించారు పట్టుకున్న వాటిపై 1,94,600 రూపాయలు జరిమానా విధించారు స్వాధీన పరుచుకున్న అల్లివేర్లు అల్లి కొమ్మలు భద్రాచలం డిపో కి తరలించనున్నట్లు ఎఫ్ఆర్ఓ కమల విలేకరులకు తెలిపారు

మహిళ సంఘాల కార్యకలాపాలకు మరింత వెసులుబాటు

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

దమ్మపేట, నవంబర్ 16 ప్రభాతవార్త:



మహిళ సంఘాల కార్యకలాపాలకు మరింత వెసులుబాటు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో డ్వాక్రా మహిళల కోసం నిర్మించనున్న కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాలు గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక స్వావలంబన సాధించడంతో పాటు కుటుంబ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహించుకోవడానికి సంఘ కార్యకలాపాలు కొనసాగించడానికి ఈ కమ్యూనిటీ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. మహిళలకు అవసరమైన సౌకర్యాలు కల్పించి వారి అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్, స్థానిక సర్పంచ్ బేతం రుక్మిణి, ఉప సర్పంచ్ కూరం సరస్వతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు డ్వాక్రా మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 16 ప్రభాతవార్త:



స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ఎసఐ దేవ్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో ఎసఐ దేవ్ సింగ్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, అజాగ్రత్త డ్రైవింగ్ వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. ప్రజల ప్రాణ రక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యమని, రోడ్డు భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

చదువే అభివృద్ధికి తొలిమెట్టు

వనవాసీకు గాదంశెట్టి కుటుంబం వితరణ

చర్ల, నవంబర్ 16 (ప్రభాత వార్త) :



చదువే నేటి తరం అభివృద్ధికి తొలిమెట్టు అని వనవాసీ కళ్యాణ పరిషత్ గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్ నరసింహారావు అన్నారు. వస్త్ర వ్యాపారి గాదంశెట్టి నర్సింహారావు ప్రశన్న లక్ష్మి కుటుంబ సభ్యులు వనవాసీ విద్యార్థులకు అందిస్తున్న సేవలు అమోఘమని పేర్కొన్నారు. నర్సింహారావు ప్రసన్న లక్ష్మి దంపతుల కుమార్తె, సాఫ్ట్ వేర్ ఉద్యోగిని లక్ష్మి నర్సింహ దివిత జన్మదినం సందర్భంగా కొమరం భీం, శబరి బాలికా విద్యార్థి నిలయ విద్యార్థులకు బియ్యం చలికోట్లు భోజనం స్వీట్స్ పండ్లు కార అందచేసారు. సోమవారం స్థానిక విద్యార్థి నిలయాలలో నిలయ కార్యదర్శులు జవ్వాది మురళీకృష్ణ బందా స్వరూపరాణి అధ్యక్షతన జరిగిన వేరువేరు కార్యక్రమాలలో నర్సింహారావు మాట్లాడారు. గాదంశెట్టి నర్సింహారావు లక్ష్మి ప్రసన్న దంపతులతో పాటు వారి కుమారుడు అమెరికా లో సాఫ్ట్ వేర్ ఉద్యోగి నరసింహ దేవ, కుమార్తె దివితలు సేవా గుణం కలవారని ప్రశంసించారు. గత కొన్నేల్లుగా ఇక్కడి విద్యార్థుల అవసరాలు, నిలయం కు కావాల్సిన వస్తువులను అందచేసి దాతృత్వం చాటుకున్నారని అన్నారు. గతంలో నర్సింహదేవా మొదటి వేతనంను అందించి బీరువా, కిటికీ గ్రిల్స్, మూడు క్వింటాల్ల బియ్యం, విద్యార్థులకు పరుపులను అందచేసిన విషయాన్ని గుర్తుచేసారు. అదే బాటలో కుమార్తె పయనించి నేడు ఆమె జన్మదినం సందర్భంగా రెండు నిలయాలకు వితరణలను అందించడం హర్షనీయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఇదే మార్గాన పయనించి పేద విద్యార్థుల చదువులకు సహకరించి వారి ఉన్నతిలో బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు దాతల సహకారంకు అనుగుణంగా నమ్మకాన్ని వమ్ముచేయకుండా విద్యనభ్యసించి జీవితంలో స్థిరపడాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో గాదంశెట్టి ప్రసన్నలక్ష్మి, గాదంశెట్టి సుధారాణి, నంబూరి అశ్వని, నిలయ కమిటీ ఉపాధ్యక్షుడు గోగికార్ రాంలక్ష్మణ్, వేములపల్లి ప్రవీణ్ బాబు, పోలిన రమాదేవి, బుటారి సుజాత, నిలయ ప్రముఖ్ లు సంతోష్, వరలక్ష్మి, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ కాంగ్రెస్ పరిశీలకులుగా పైడా రాజేంద్ర ప్రసాద్

పాల్వంచ టౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త: పట్టణ కాంగ్రెస్ కమిటీ వ్యవహారాల పరిశీలకులుగా నియమితులైన జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పైడా రాజేంద్ర ప్రసాద్‌ను పట్టణ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న ఆదేశాల మేరకు, టీపీసీసీ నిర్దేశించిన పాల్వంచ పట్టణానికి సంబంధించిన సమాచారాన్ని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు, పరిశీలకుడు పైడా రాజేంద్ర ప్రసాద్‌కు అందజేశారు. జిల్లా కాంగ్రెస్ లేబర్ సెల్ అధ్యక్షుడు సాదం రామకృష్ణ, నాయకులు దొప్పలపూడి సురేష్ బాబు, బానోత్ రాము నాయక్, గుండు రవి, ఓలపల్లి రాంబాబు, బిల్లా సుజిత్, బాలు, మాలు నాయక్, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు షేక్ దస్తగిరి, రఫీ, ఓబీసీ నాయకుడు కాపర్తి చారి, యూత్ కాంగ్రెస్ నాయకుడు గండు భరత్ తదితరులు పాల్గొన్నారు.

కార్తీక మాసంలో కార్తీక సోమవారాలకు విశేష ప్రాధాన్యత

శివనామస్మరణతో మారుమోగుతున్న శైవక్షేత్రాలు.. ఉపవాసాలు, అభిషేకాలు..దీపారాధనలతో భక్తుల ఆధ్యాత్మిక సందడి. కార్తీక మాసం అంటేనే ఆధ్యాత్మిక శోభకు ప్రతీక.

ఏన్కూరు,నవంబర్ 16, ప్రభాత వార్త

:హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన మాసాల్లో కార్తీక మాసానికి ప్రత్యేక స్థానం ఉంది.ఈ మాసం పరమ శివుడికి ఎంతో ప్రీతికరమైనదిగా భక్తులు విశ్వసిస్తారు..ముఖ్యంగా కార్తీక సోమవారాలకు విశేషమైన ప్రాధాన్యతఉంది. ఈ సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతుండగా..ఎక్కడ చూసినా హరహర మహాదేవ..ఓం నమః శివాయ నామస్మరణలు వినిపిస్తాయి.కార్తీక సోమవారాల ప్రత్యేకత ఏమిటి?సోమవారం శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజుగా పురాణాలు..హిందూ సంప్రదాయాలు పేర్కొంటాయి.అందుకే కార్తీక మాసంలో వచ్చే ప్రతి సోమవారాన్ని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు.ఈ రోజున తెల్లవారుజా మునే నిద్రలేచి పవిత్ర స్నానాలు ఆచరించి..శివాలయాలకు వెళ్లి పరమశివుడిని దర్శించుకుంటారు.కార్తీక సోమవారం ఉపవాసం ఉండటం..శివలింగానికి అభిషేకం చేయించడం..బిల్వదళాలతో అర్చించడం..దీపారాధన చేయడం విశేషంగా భావిస్తారు.ఇలా ఆచరించడం వల్ల మనశ్శాంతి..కుటుంబ సౌఖ్యం..ఆయురారోగ్యాలు కలుగుతాయని భక్తుల నమ్మకం.కార్తీక మాసంలో





శివుడికి ఏం చేస్తారు?కార్తీక మాసంలో పరమశివుడిని ప్రసన్నం చేసుకునేందుకు భక్తులు వివిధ రకాల పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు.1. రుద్రాభిషేకం: శివలింగానికి పవిత్ర జలం..పాలు..పెరుగు..తేనె..నెయ్యి తదితర ద్రవ్యాలతో అభిషేకం చేస్తా రు. అభిషేక సమయంలో రుద్రం, నమకం, చమకం వంటి మంత్రాలను పఠిస్తారు.2.బిల్వదళాల పూజ: శివుడికి అ త్యంత ప్రీతికరమైనవిగా భావించే బిల్వపత్రాలతో అర్చన చేస్తారు.మూడు ఆకులు కలిగిన బిల్వదళాలను సమ ర్పిస్తూ ఓం నమఃశివాయ మంత్రాన్ని జపిస్తారు.3.ఉపవాస దీక్ష: కార్తీక సోమవారాల్లో భక్తులు ఉపవాసం లేదా ని యమబద్ధమైన ఆహారాన్ని పాటిస్తూ శివనామస్మరణలో గడుపుతారు.4. దీపారాధన: కార్తీక మాసంలో దీపాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. ఇంటి గడప వద్ద, తులసి కోట వద్ద..శివాలయాల్లో దీపాలు వెలిగిస్తారు.నువ్వుల నూనె తో లేదా ఆవు నెయ్యితో దీపాలు వెలిగించడం శుభప్రదంగా భావిస్తారు.5.కార్తీక దీపోత్సవం: ఆలయాల్లో దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.కొన్ని ప్రాంతాల్లో వనభోజనాలు..ఉసిరిచెట్టు వద్ద పూజలు..తులసి పూ జలు కూడా నిర్వహిస్తారు.దీపారాధనతో తొలగిపోతాయని భక్తుల విశ్వాసం:కార్తీక మాసంలో దీపం వెలిగించడం అజ్ఞానమనే చీకటిని తొలగించి జ్ఞానమనే వెలుగును నింపుతుందనే ఆధ్యాత్మి క భావనకు ప్రతీక. ఈ మాసంలో ప్రతిరోజూ సాయంత్రం ఇంట్లో దీపం వెలిగించి శివనామస్మరణ చేయడం ఆనవాయితీగా వస్తోంది.ముఖ్యంగా కార్తీక పౌర్ణమి రోజున దీపోత్స వాలు వైభవంగా నిర్వహిస్తారు.భక్తి, నియమం, ఆధ్యాత్మికతకు ప్రతీక కార్తీక మాసం:కార్తీక మాసం కేవలం పూజలు..వ్రతాలకే పరిమితం కాదు.మనిషిలో భక్తిభావం..దైవచింతన..దానధర్మాలు..సేవా భావం పెంపొందించే పవిత్ర సమయం.ఈ మాసంలో శివనామస్మరణ చేయడం.. పేదలకు అన్నదానం చేయడం..అ వసరమైన వారికి సహాయం చేయడం కూడా ఎంతో పుణ్యప్రదమైన కార్యాలుగా భావిస్తారు.హర హర మహాదేవ.. శంభో శంక! అంటూ భక్తులు కార్తీక మాసమంతా పరమశివుడిని ఆరాధిస్తూ ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందుతారు. భక్తిశ్రద్ధలతో చేసే పూజలు మనసుకు ప్రశాంతతను..జీవితానికి సానుకూలతను అందిస్తాయని భక్తుల విశ్వాసం. అందుకే కార్తీక మాసం హిందూ సంప్రదాయంలో భక్తి.. పవిత్రత..ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా నిలుస్తోంది.



ఐదోసారి యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా డీఎస్.

.ఏన్కూరు, నవంబర్ 16, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) ఖమ్మం జిల్లా ఏడవ మహా సభల్లో జిల్లా కార్య దర్శిగా డీఎస్.నాగేశ్వరరావు వరుసగా ఐదోసారి ఎన్నికయ్యారు. ముదిగొండ మం డల కేంద్రంలో ఈ నెల 15,16 తేదీల్లో నిర్వహించిన టీఎస్ యూటీఎఫ్ ఖమ్మం జిల్లా ఏడవ జిల్లా మహాసభల్లో నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. గతంలో జిల్లా కార్యదర్శిగా పనిచేసిన సమయంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి..నిరంతర ఉద్యమాలు..ఉపాధ్యాయులకు అందించిన సేవలు అభినందనీయమని మండలకమిటీ ప్రశంసించింది. డీఎస్.నాగేశ్వరరావు ఐదోసారి జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టడం తనకు ఎంతో సంతో షాన్ని కలిగించడంతో పాటు మరింత బాధ్యతను పెంచిందని డీఎస్.నాగేశ్వరరావు .రాబోయే కాలంలో ప్రభుత్వ విద్యారంగంపై ప్రభుత్వ వైఖరిని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ..విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల హక్కుల సాధనకు మరింత బలంగా పోరాడుతానని స్పష్టం చేశారు.ా సంఘం మండల అధ్యక్షుడు బి.రామ్ చంద్, ప్రధాన కార్యదర్శి మూడ్. పుల్లయ్య, ఉపాధ్యక్షులు శంకరరావు,శ్రీదేవి, కోశాధికారి నరసింహారావు నాగేశ్వరరావుకు అభినందన లు శుభాకాంక్షలు తెలిపారు. మూల పోచారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.నాగరాజు, ఉపాధ్యా య సిబ్బంది బి.శోభన్,బి. సింగ్య,బి.సక్రాం, బి.రవి,పి.రమేష్, బి.వసంతదేవి, వెంకటరమణ, చందర్ రావు,డి.ఉషశ్రీ, హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా వాణి వివేకానంద విద్యాలయం వన సమారాధన

వైరా టౌన్ నవంబర్ 16 (ప్రభాతవార్త)

కార్తీక మాసం సందర్భంగా వాణి వివేకానంద విద్యాలయం ఆధ్వర్యంలో పిక్నిక్ (వనసమారాధన) కార్యక్రమాన్ని స్థానిక సోమవారం మామిడి తోటలో ఏర్పాటు చేశారు ముందుగా పాఠశాల విద్యార్థులతో అనేక సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు మహిళా టీచర్స్ క్రీడా పోటీలు విద్యార్థులకు ఆటలు పాటలు ఘనంగా నిర్వహించారు ఈ యొక్క కార్తీకమాస వన సమారాధన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ చావా శ్రీనివాసరావు, కట్ట కృష్ణార్జున రావు, సూర్యదేవర శ్రీధర్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ఇలాంటి పిక్నిక్ కార్యక్రమాలు నిర్వహించడం చాలా





సంతోషకరమని. వాణి వివేకానంద విద్యాలయం ఆధ్వర్యంలో జరిగే ఏ కార్యక్రమం అయినా చాలా విజయవంతంగా ఉంటుందని జిల్లా స్థాయిలో జరిగే ఏ పోటీ పరీక్షలలోనైనా సాంస్కృతిక కార్యక్రమాలలోనైనా వాణి విద్యాలయానికి ఒక మంచి పేరు ఉందని వారు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరావు, ప్రిన్సిపల్ వాణి మాట్లాడుతూ కార్తీక మాస వనసమారాధన ఈ యొక్క చల్లటి ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు హాస్య సన్నివేశాలు అద్భుతంగా కనబరిచారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గింజుపల్లి జనార్ధన్, గాయని బేగం, డాన్స్ టీచర్స్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఓపిఎస్ ఉద్యోగులను సిపిఎస్ లోకి మార్చాలి

కారేపల్లి, నవంబర్ 16 ప్రభాతవా



రాష్ట్ర ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు ఓపిఎస్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులను సీపీఎస్ విధానంలోకి మార్చాలని కోరుతూ సింగరేణి మండల పంచాయతీ కార్యదర్శులు సమూహ సెలవులకు సిద్ధమయ్యారు.ఈ మేరకు నవంబర్ 17, 2026న సమూహ సెలవులు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం సింగరేణి మండల పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.పద్మ కు సెలవు వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రస్థాయిలో ఉద్యోగులు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కార్యదర్శులు తెలిపారు.

కారేపల్లిలో 58 మందికి నూతన పెన్షన్లు మంజూరు



.కారేపల్లి,నవంబర్ 16 ప్రభాతవార్త

అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు లక్ష్యంగా పనిచేస్తున్నానని సింగరేణి సర్పంచ్ వీర ప్రతాప్ టోనీ అన్నారు.కారేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు సోమవారం గ్రామసభలోనూతనంగా మంజూరైన పెన్షన్ల మంజూరు పత్రాలతో పాటు స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. టోనీ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ పరిధిలో వితంతు,వికలాంగుల పెన్షన్ల కోసం మొత్తం 85 మంది దరఖాస్తు చేసుకోగా,అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం 58 మందికి పెన్షన్లు మంజూరైనట్లు తెలిపారు.అదేవిధంగా గ్రామపంచాయతీ పరిధిలోని 1,684 మంది లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేసినట్లు పేర్కొన్నారు. సింగరేణి గ్రామంలో 53 ఇందిరమ్మ ఇల్లు మరో 10 ఇల్లు త్వరలోనే పూర్తవుతాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి,కార్యదర్శి నెహ్రూ,వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది,లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నిరుపేదలకు సహకారం అందించాలి పేదవాళ్లను ఆదరించాలి

పాస్టర్ వికాస్ డేనియల్ జాషువా

తన్నీరు మధుసూదన్ రావు

కారేపల్లి నవంబర్ 16 ప్రభాతవార్త

నిరుపేద కుటుంబాలకు సహాయ సహకారాలు అందించాలని పేదలను ఆదరించాలని పాస్టర్ వికాస్ డేనియల్ జాషువా జిల్లా ఫాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు తన్నీరు మధుసూదన్ రావులు అన్నారుసింగరేణి మండల పాస్టర్స్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కారేపల్లి బీరాక అపోస్తలిక్ చర్చిలో పాస్టర్ జయరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాస్టర్ వికాస్ డానియల్ జాషువా తన్నీరు మధుసూదన్ రావులు మాట్లాడుతూ దేశ ప్రజల కోసం మనం ప్రార్థనలు చేయాలి దేశం క్షేమంగా ఉన్నప్పుడే మనము క్షేమంగా ఉంటాం అన్నారు. దిక్కులేని వారిని ఆదుకోవాలని ఏసుక్రీస్తు ప్రభు మతాన్ని స్థాపించడానికి రాలేదని అన్నారు. ఏసుక్రీస్తు చెప్పిన మాటలను బోధించాలని ఇతరుల పట్ల మనము మర్యాదగా నడుచుకోవాలన్నారు. దేవునికి భయపడా లని మనం చేసే పనులు ప్రజలు మదిలో ఉండాలని మంచి ప్రవర్తనతో నడవాలి ఏసుప్రభు మనకి బోధించిన విధానం శాంతి అన్నారు. . సమావేశంలో జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు తన్నీరు మధుసూదన్ రావుతో కలిసి మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని పోతూ ప్రేమ అనురాగాలతో శాంతియుతంగా జీవించడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలన్నారు.విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ జేమ్స్ చాకో



పుట్టినరోజు సందర్భంగా కేకును కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకొన్నారు.మండల అధ్యక్షులుగా జాన్ ప్రకాష్ మండల సెక్రెటరీగా ఎం బాబురావుని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రేమ్ సాగర్, విలియంకేరి, పాల్ రాజు,బి బాబురావు, కరుణాకర్,శ్యాంసుందర్, జాషువా,జయరాజు, ఉదయ్ కిరణ్,అఖిల్,జీ ప్రసాద్,భక్త సింగ్, సువర్ణ రాజు,జాన్సన్, బాలకిషన్, లివిస్టన్,ఆనందరావు పాల్గొన్నారు.

సత్తుపల్లి, ఏంసూరు, మండల పార్టీలు ప్రకటించిన డిసిసి అధ్యక్షులు

రాహుల్ ను దేశ ప్రధాని చేసే లక్ష్యంగా పనిచేయాలి

ఎమ్మెల్యే డాక్టర్ మట్టా, డిసిసి అధ్యక్షులు

సత్తుపల్లి నవంబర్ 16 ప్రభాతవార్త



రాబోయే రోజుల్లో ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీని దేశప్రధానమంత్రిగా చేసుకునే లక్ష్యంతో ప్రతి కార్యకర్త అంకిత భావంతో పనిచేయాలని, గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, జిల్లా డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ లు పార్టీ నాయకులకు కార్యకర్తలకుపిలుపునిచ్చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని సత్తుపల్లి ,ఎంసూరు, మండలాల కాంగ్రెస్ పార్టీ కమిటీ లను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయ నందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లా ఆధ్వర్యంలో ఖమ్మం డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ సోమవారం ప్రకటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సత్తుపల్లి మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ప్రతి గ్రామంలో పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేస్తూ గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న తీరును డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లు అభినందించారు. సత్తుపల్లి పట్టణంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పట్టణ కమిటీ ఏర్పాటులో కీలకంగా సహకరిస్తున్న గాదే చెన్నారావునుఅభినందించారు. ఏంసూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ మండలంలో అన్ని గ్రామాలను సమన్వయం చేసుకుంటూ పార్టీ కమిటీలు ఏర్పాటు లో మరుకైన పాత్ర పోషిస్తున్న మండల పార్టీ అధ్యక్షులు కాసరచంద్రశేఖర్ రెడ్డిని ఎమ్మెల్యే, డిసిసి, అధ్యక్షులుఅభినందించారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పై ఉందని ఎమ్మెల్యే, డిసిసి, అధ్యక్షులు కోరారు. ఖమ్మం జిల్లాలోని తొలిసారిగా సత్తుపల్లి మండలం ,టౌను, ఏంసూరు, మండల కాంగ్రెస్ పార్టీ కమిటీలను అధికారికంగా ప్రకటించడం పట్ల పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, డిసిసి కార్యదర్శులు దామెర రమేష్, పుచ్చకాయల సోమిరెడ్డి,మాజీ ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహనా కమల్ పాష, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాష, బొంతు వేణు, కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. రెండుమండల కాంగ్రెస్ కమిటీ బాధ్యులు వీరే...సత్తుపల్లి మండల పార్టీ అధ్యక్షులుగా భీమ్ రెడ్డి సుబ్బారెడ్డి,ఉపాధ్యక్షులుగా పాణ్యం ఈశ్వర్, కొప్పుల శ్రీనివాసరావు, షేక్ ఖలీల్, ప్రధాన కార్యదర్శులుగా, కోర్స వసంతరావు, మోదుగుమూడి తులసీదేవి, గొల్లమూడి మధు, మందపాటి వెంకట్రామిరెడ్డి, పొన్నగంటి జోగారావు, కార్యదర్శులుగా, జరుపుల పార్వతి, మోదుగు కుమారి, నక్కంటి మారేశ్వరి, కొండ జయరాజు, కోటమర్తి జోహార్ లాల్ ,పొదిలి శ్రీను, లను నియమించగా, కోశాధికారిగా వర్ష ముత్తమ్మ ను నియమించారు. వీరితోపాటు ఏడుగురిని ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా నియమించారు. ఏంసూరు మండల పార్టీ అధ్యక్షులుగా కాసర చంద్రశేఖర్ రెడ్డిని నిర్మించారు.



సత్తుపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ

ఓపెన్ టాప్ జీపు పై మంత్రి తుమ్మల,

ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు, డాక్టర్ మట్ట

సత్తుపల్లి నవంబర్ 16 ప్రభాతవార్త



నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో సోమవారం నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ చల్ల గుళ్ళ నరసింహారావు, పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముందుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని జేవియర్ పార్క్ నుండి ప్రారంభమై పాత సెంటర్, ఆర్టీసీ రింగ్ సెంటర్, ప్రధాన రహదారి మీదగా ప్రమాణ స్వీకారం ప్రాంగణం అయినవ్యవసాయమార్కెట్ కార్యాలయం వరకు ద్విచక్ర మోటార్ సైకిళ్ళు పై జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ లో నాయకులు కార్యకర్తలతో కొనసాగింది. ముందు బాగానా ఈ ర్యాలీలో ఓపెన్ టాప్ జీప్ పై రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, టీపీసీసీ కార్యదర్శి,ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయ నందు, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, నూతన ఏఎంసి చైర్మన్ చల్లగుళ్ల నరసింహారావులు రోడ్డుకిరువైపులా ఉన్న ప్రజలకు అభివాదం చేసుకుంటూ వచ్చారు. ఈ ర్యాలీలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి సుబ్బారెడ్డి, టౌన్ అధ్యక్షులు గాదె చెన్నారావు, మాజీ ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహనాకమల్ పాష, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, తమ్మిన రవి, బొంతు వేణు,నూతనంగా నియమించిన ఏఎంసీ డైరెక్టర్లు, కౌన్సిలర్స్, సత్తుపల్లి ఏంసూరు మండలాల నుంచి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

సింగరేణి సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ రిలే నిరాహార దీక్షలు

ఈ నెల 18, 19 తేదీల్లో అన్ని జీఎం కార్యాలయాల ముందు దీక్షలు

కార్మిక సమస్యల పరిష్కారమే లక్ష్యం సుధాకర్

సత్తుపల్లి నవంబర్ 16 ప్రభాతవార్త



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఈ నెల 18, 19 తేదీల్లో తలపెట్టిన రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు.సోమవారం సత్తుపల్లి జీవిఆర్ ఓ సి లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నాయకులు సుధాకర్ మాట్లాడుతూ ఏఐటీయూసీ కేంద్ర నాయకత్వం తీసుకున్న నిర్ణయం మేరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల ఎదుట రెండు రోజులపాటు రిలే నిరాహారదీక్షలు నిర్వహించనున్నట్లుతెలిపారు.అందులో భాగంగా సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట నిర్వహించే రిలే నిరాహార దీక్షల్లో కార్మికులు, యూనియన్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రధానంగా మూడు డిమాండ్ల సాధన కోసం ఈ ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు నాయకులు వెల్లడించారు.మొదటిగా, ప్రతి నెలా మెడికల్ బోర్డు నిర్వహించి, గతంలో మాదిరిగా 100 శాతం డిపెండెంట్ ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇప్పటికే మెడికల్ ఫిట్ అయినప్పటికీ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న సుమారు 200 మంది డిపెండెంట్లకు వెంటనే నియామక పత్రాలు అందజేయాలనికోరారు. అదేవిధంగా టీఎస్ జెన్‌కో, ట్రాన్స్‌కో నుంచి సింగరేణికి రావాల్సిన రూ.59,000 కోట్ల మొండి బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని,కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం, యాజమాన్యం చేస్తున్న జాప్యాన్ని వారి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, యూనియన్ తో కుదుర్చుకున్న పెండింగ్ డిమాండ్ల సాధన కోసం ఈ రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై దీక్షలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు దార భీమయ్య బ్రాంచ్ సహాయ కార్యదర్శి ఆర్ భరణి, పిట్ కార్యదర్శి జి నరసింహ రావు, భారీగాలా శేఖర్, జి, బాల సుబ్రహ్మణ్యం, బుగ్గ సుధాకర్,భరత్ శ్రీను,మోతిలాల్ కే,జయరాజు, శ్రవణ్, ఎండీ నాజార్, ఎస్ కే, యాబ్కె అలీ,ఏ క్రాంతి కుమార్, రాంబాబు, బి తిరుపతి, బి శంకర్,భాస్కర్ లాల్, బి నాగేష్ బొంతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు ప్రారంభమైన కొనుగోలు కేంద్రాలు

వార్త ఎఫెక్ట్

పెనుబల్లి నవంబర్ 16 ప్రభాతవార్త



ఈనెల 11న ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు అనే శీర్షికన ప్రచురితమైన వార్తా కథనానికి గాను స్పందించిన జిల్లా అధికారుల ఆదేశాలతో ఎట్టకేలకు గత మూడు రోజులుగా రోజుకు ఒకటి రెండు కొనుగోలు కేంద్రాలను తూతూ మంత్రంగా ప్రారంభిస్తూ వస్తున్నారు. వార్త కథనానికి ముందు సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని మిగతా నాలుగు మండలాలకు భిన్నంగా పెనుబల్లి మండల ఐకెపి అధికారులు నిరక్ష్యం వలన అక్టోబర్ 1 న నే జిల్లా వ్యాప్తంగా గతంలో ఉన్న అన్ని ఐకెపి కేంద్రాలను ప్రారంభించాలని ఇచ్చిన ఆదేశాలతో అధికార యంత్రాంగం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికీ పెనుబల్లి మండల పరిధిలో మాత్రం అక్టోబర్ 1న ఏ ఒక్క కొనుగోలు కేంద్రం ప్రారంభించలేదు. వార్త కథనం తర్వాత మాత్రమే జిల్లా అధికారుల అక్షింతలతో మండల అధికారులు క్షేత్రస్థాయి సిబ్బంది అక్కడక్కడ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. మండల పరిధిలోని అడవి మల్లెల కుప్పెనకుంట్ల లింగగూడెం మండల పాడు ఇలా ఐదారు గ్రామాల్లో మాత్రమే ఇప్పటికి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఎప్పుడైనా కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తేనే వ్యాపారస్తులు సైతం రైతు దగ్గర ఉన్న ధాన్యానికి రూపాయి అదనంగా చెల్లించి కొనుగోలు చేస్తుంటారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోతే తప్పనిసరిగా వ్యాపారులకి ఇవ్వాల్సిందని ఆలోచనతో వ్యాపారులు సైతం తమకు తోచిన ధరకే రైతుకో తీరుగా, గ్రామానికోతీరుగా ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ వస్తున్నారు. ఇకనైనా మండల పరిధిలోని ఇప్పటికీ ప్రారంభించిన గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని ఆ గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

బాలల హక్కులపై అవగాహన ర్యాలీ

అడవి మల్లెల సాంఘిక సంక్షేమ గురుకుల

పాఠశాల కళాశాల విద్యార్థులచే గ్రామంలో ర్యాలీ

పెనుబల్లి నవంబర్16ప్రభాతవార్త

బాలల హక్కులపై వారం రోజులు పాటు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా మండల పరిధిలోని అడవి మల్లెల సాంఘిక సంక్షేమ గురుకులపాఠశాల మరియు కళాశాల విద్యార్థినిలు ఈరోజు భారత ప్రభుత్వం బాలలకు కల్పిస్తున్న హక్కులపై లకార్డులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.అడవిమల్లెల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి బివీప్రేమ రాణి మరియు వైస్ ప్రిన్సిపల్ ఉమారాణిల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ ప్రేమ రాణి మాట్లాడుతూ చదువు యొక్క ప్రాముఖ్యత గురించి మరియు బాలల సంరక్షణ గురించి, విద్య యొక్క ఆవశ్యకత గురించి మరియు బాల్య దశ నుంచి విద్యార్థులకు ప్రధానంగా కావలసింది విద్యాభ్యాసం మాత్రమేనని, ఆడపిల్లల పట్ల వివక్షత చూపకూడదు అని సృష్టిలో స్త్రీ, పురుషులు అందరూ సమానులేనని తెలిపారు.సరస్వతీ కటాక్షం ఉంటే విద్యార్థి భవిష్యత్తు చాలా అందంగా ఉంటుందని ప్రేమరాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

రైతుల సంక్షేమమే మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ ధ్యేయం

మధుకాన్ సంస్థ వ్యవస్థాపకులు నామా నాగేశ్వరరావు

మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలో చెరుకు క్రషింగ్ ప్రారంభం

చెరకు రైతుల శ్రేయస్సును కాంక్షిస్తూ సుదర్శన హోమం

నష్టాలు వస్తున్నా రైతుల కోసమే షుగర్ ఫ్యాక్టరీ నిర్వహణ చేస్తున్నాం నామ



నేలకొండపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త:

రైతుల సంక్షేమమే మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ ధ్యేయమని మాజీ ఎంపీ, మధుకాన్ సంస్థ వ్యవస్థాపకులు నామా నాగేశ్వరరావు వెల్లడించారు. సోమవారం రాజేశ్వరపురం గ్రామ సమీపం లోని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కర్మాగారం నందు 2026-27 చెరకు గానుగ సీజన్ ను ఘనంగా ప్రారంభమైంది. ఆ సంస్థ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు తన సతీమణి చిన్నమ్మతో కలిసి ఉదయం గంటలు 9.54 నిమిషాలకు చెరకు గడలను గానుగలో వేసి సీజన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కర్మాగారంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, నూతన గానుగ సీజన్ విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. అనంతరం, కర్మాగారం జోన్ పరిధిలోని చెరకు రైతులు, వివిధ రైతు సంఘాల నాయకులతో నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులతో కర్మాగారానికి ఉన్న అనుబంధాన్ని, చెరకు సాగులో వారు ఎదుర్కొంటున్న పరిస్థితులను వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో చక్కెర పరిశ్రమ తీవ్ర గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నదని పేర్కొన్నారు. అనేక ఆర్థిక, నిర్వహణ పరమైన సవాళ్లు పరిశ్రమల మనుగడకు ఇబ్బందిగా మారుతున్నాయని వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులు కర్మాగారానికి సహకరించాలని ఆయన కోరారు.







రైతులు, పరిశ్రమ పరస్పర సహకారంతో ముందుకు సాగినప్పుడే ఇరువర్గాలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. మధుకాన్ కర్మాగారం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఎదుర్కొన్న ఆర్థిక పరిస్థితులను ఈ సందర్భంగా రైతులకు వివరించారు. మొత్తం 26 సంవత్సరాల నిర్వహణలో కోజనరేషన్ విద్యుత్ ఉత్పత్తి విభాగంలో రెండేళ్లు, చక్కెర ఉత్పత్తి విభాగంలో మరో రెండేళ్లు మాత్రమే లాభాలు వచ్చాయని, మిగిలిన 22 సంవత్సరాలు నష్టాలను ఎదుర్కొంటూనే కర్మాగారాన్ని కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు. అయినప్పటికీ రైతులకు అండగా నిలవాలనే సంకల్పంతో పరిశ్రమను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అనేక చక్కెర కర్మాగారాలు నష్టాలను భరించలేక మూతపడిన విషయాన్ని గుర్తుచేశారు. చక్కెర పరిశ్రమల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణంలో రైతులకు అందుబాటులో ఉండి, వారికి తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో మధుకాన్‌ను కొనసాగిస్తున్నట్లు ఆయన వివరించారు. తన తండ్రి స్వర్గీయ ముత్తయ్య కూడా రైతేనని, తాను సైతం రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినని నామ తెలియజేశారు. రైతుల కష్టాలు, వారి జీవన పరిస్థితులు తనకు తెలుసునని, రైతుల కోసం ఏదో ఒకటి చేయాలనే తపనతోనే ఈ కర్మాగారాన్ని నిర్వహిస్తున్నానని చెప్పారు. కర్మాగారాన్ని నిర్వహించడం వెనుక ఎలాంటి లాభాపేక్ష లేదని, రైతులకు మేలు జరగాలనే ప్రధాన ఉద్దేశంతోనే ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. చెరకు రైతులకు కర్మాగారంతో ఉన్న అనుబంధం ఎంతో కీలకమని, రైతుల సహకారం, సిబ్బంది అంకితభావం పరిశ్రమ అభివృద్ధికి ఎంతో అవసరమన్నారు. ఈ గానుగ సీజన్‌లో అందరూ సమష్టిగా పనిచేసి విజయవంతం చేయాలన్నారు. అనంతరం రైతులు, కర్మాగార సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, శ్రేయస్సును కాంక్షిస్తూ ప్రత్యేకంగా సుదర్శన హోమాన్ని నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య అత్యంత వైభవంగా జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పలువురు పాల్గొని పూజలు నిర్వహించారు. హోమం ముగిసిన అనంతరం పూజారులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నామ కుటుంబ సభ్యులు, సంస్థ ఏవిపి కోటయ్య, శ్రేయోభిలాషులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, చెరకు రైతులు, కర్మాగార అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



రాజకీయలకు అతీతంగా రాజీవ్ యువ వికాస పథకంను అమలు చేయాలి

మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్



నేలకొండపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త:

రాజకీయలకు అతీతంగా రాజీవ్ యువ వికాస పథకంను ప్రభుత్వం అమలు చేయాలని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. సోమవారం నేలకొండపల్లి నందు మండల బిజెపి పార్టీ సమావేశం స్థానిక మండల పార్టీ కార్యాలయం నందు జరిగింది. ఈ సమావేశంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకం ద్వారా తెలంగాణలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిర్ణయించిందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం యువతకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయాన్ని ప్రతి ఒక్క అర్హులకు రాజకీయాలకు అతీతంగా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, పిట్టల సూరిబాబు, సయ్యద్ మోహినుద్దీన్, బాజా రామకృష్ణ, ఏపూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫామ్స్, షూస్, బోధనోపకరణాల పంపిణీ



వైరా టౌన్ నవంబర్ 16 (ప్రభాతవార్త)

వైరా మండలానికి మంజూరైన ఐదు ప్రీప్రైమరీ సెక్షన్లలో భాగంగా సోమవారం మండలంలోని ఎంపీపీ ఎస్ వైరా మరియు ఎం పి పి ఎస్ పాలడుగు పాఠశాలల్లో ప్రీప్రైమరీ విద్యార్థులకు అవసరమైన కుర్చీలు, టేబుల్స్ , యూనిఫామ్స్, షూస్,ఆడుకొనే పరికరాలు తదితర సామగ్రిని పంపిణీ చేయడం జరిగింది. మొదట ఎంపీపీ ఎస్ పాలడుగు పాఠశాలలో సుమారు రూ.50,000 వ్యయంతో మరమ్మతులు పూర్తి చేసి, ప్రీప్రైమరీ విద్యార్థుల కోసం సుందరంగా సిద్ధం చేసిన తరగతి గదిని గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు వనమా సత్యం కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి చావా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కారుమంచి దయాకర్ గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, విశ్రాంత ఉపాధ్యాయులు వనమా సత్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ప్రీప్రైమరీ విద్యార్థులకు కుర్చీలు పరికరాలు, యూనిఫామ్స్, షూస్ తదితర సామగ్రిని ఎం.ఈ.ఓ చేతుల మీద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రీప్రైమరీ ఇన్ స్ట్రక్టర్ అనూష, ఆయా యాకూబ్ బీ తదితరులు పాల్గొన్నారు.

20 వ వార్డ్‌లో సి సి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన



వైరా టౌన్ నవంబర్ 16 (ప్రభాతవార్త)

వైరా 20 వ వార్డ్ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కృషి, పట్టుదల తో(ఎమ్మెల్యే) నిధులతో, వార్డ్ కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు ఆధ్వర్యంలో సోమవారం సూతకాని దేవసహాయం ఇంటి పక్కన రోడ్డు నందు 10లక్షలు రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఛైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా ప్రతీ ఇంటికి వాటర్ ,ప్రతి రోడ్ సీసీ నిర్మాణం, అలాగే మౌలిక వసతుల కల్పనలో ఎటువంటి జాప్యం లేకుండా జరిగేలా చూస్తామన్నారు. మాలోత్ రాందాస్ నాయక్ (ఎమ్మెల్యే) నిధులతో వైరా మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా టౌన్ ప్రెసిడెంట్ వీరంశెట్టి సీతారాములు, సీనియర్ నాయకులు పొదిల్ల హరినాథ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మున్సిపల్ ఏ ఈ శ్రీ మాన్య, 7 వ వార్డ్ కౌన్సిలర్ ఫణితి సైదులు, వేముల రత్నాకర్, సుతకాని ప్రేమ్ చంద్, రాంగోపాల్, మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, రవితేజ, రవి, హనుమంతురావు, వార్డ్ కాంగ్రెస్ నాయకులు పువ్వాళ్ళ రాము తదితరులు పాల్గొన్నారు.

వీవో బిల్డింగ్ నిర్మాణ స్థలం మార్చాలి ప్రజావాణిలో ప్రజల ఫిర్యాదు

బండిపాడుకు బదులుగా కొండాయిగూడెం రెవిన్యూ లో ప్రభుత్వ స్థలం కేటాయించాలని వినతి



కామేపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త :

రుక్కితండా పంచాయతీ పరిధిలోని మహిళా సమాఖ్య నిర్మాణ స్థలాన్ని మార్చాలని కోరుతూ బండిపాడు,రాయిగూడెం గ్రామ ప్రజలు కామేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.మహిళా సమాఖ్య భవన నిర్మాణ నిమిత్తం గతంలో బండిపా డు హ్యాబిటేషన్‌లోని కూలిపోయే స్థితిలో ఉన్న అంగన్‌వాడీ1 స్థలాన్ని ఎంపిక చేసి జిల్లా కలెక్టర్ కు ప్రతిపాదనలు పంపడం జరిగిందని వారు పేర్కొన్నా రు.అయితే ఈ ప్రతి పాదనను పరిశీలించి మం జూరు చేయకపోవటం వలన రాయిగూడెం హ్యాబిటేషన్‌లో ఉన్న తిరుప తమ్మ తల్లి గుడి పక్కన కొండాయిగూడెం చెరువు శిఖం స్థలానికి ప్రక్కనే కేటాయించాలని గ్రామస్తులు కోరారు.స్థానిక అవసరాలకు అనుగుణం గా ప్రభుత్వ భూమిని కేటాయించి భవన నిర్మాణం చేపట్టాలని వారు అధికారులను అభ్యర్థించారు.

నవంబర్ 19న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఖమ్మంలో పర్యటన

పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఏర్పాట్లు పూర్తి చేయాలి

కేంద్ర మంత్రి పర్యటన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం కలెక్టరేట్ నవంబర్ 16: (ప్రభాతవార్త)

కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈ నెల 19న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి కేంద్రమంత్రి పర్యటన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షి ంచారు.

ఖమ్మం జిల్లా జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ దివ్య కేంద్రమంత్రి పర్యటనకు సంబంధించిన వివరాలను కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా ..జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఈ నెల 19న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నందున, కేంద్రమంత్రి పర్యటనకు సంబంధించి ఈవెంట్ మేనేజర్ అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మినిట్ టు మినిట్ ప్రోగ్రాం రూపొందించి, కార్యక్రమాల షెడ్యూల్‌ను ముందుగానే ఖరారు చేయాలని కలెక్టర్ సూచించారు. పర్యటనలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి సంబంధించి స్పష్టమైన ప్రణాళిక రూపొందించాలని, ఆయా శాఖలకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వ హించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

హెలిప్యాడ్, రహదారుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి:

కేంద్ర మంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్ ఏర్పాట్లను అవసరమైన ప్రమాణాల ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్ అండ్ బి శాఖ అధికారులు పర్యటన మారా ల్లో రహదారులకు ఇరువైపులా అవసరమైన మర మ్మతులు, ఇతర మౌళిక సదుపాయాల ఏర్పా ట్లను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.

కేంద్రమంత్రి పర్యటనలో పాల్గొనే వీ.వీ.ఐ.పీ లు, వీ.ఐ.పీ.లు, సాధారణ ప్రజలకు వేర్వేరుగా పాసులు జారీ చేయాలని, వారి ప్రవేశ మార్గాలు, కూర్చునే ఏర్పాట్లను ప్రత్యేకంగా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. సభా ప్రాంగణంలో ఎలాంటి గందరగోళం లేకుండా వేర్వేరు ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సభా వేదిక సామర్థ్యానికి అనుగుణంగా వేదికపై ఉండే వారి సంఖ్యను ముందుగానే నిర్ధారించాలని, ప్రసంగించేవారి వివరాలు, ప్రసంగాల క్రమం, యాంకర్ నిర్వహణ తదితర అంశాలను ఖరారు చేయాలని పి.డి. దివ్య కు సూచించారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సీటింగ్, పార్కింగ్, భద్రత, ఇతర సౌకర్యాలను సమగ్రంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. కేంద్ర మంత్రి పర్యటనకు సంబంధించి అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, వారికి కేటాయించిన పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు డీ.సీ.పీ. రామానుజం, ఆర్ అండ్ బి ఎస్.ఇ యుగంధర్ రావు, పి.ఆర్ ఎస్.ఇ వెంకట్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్.ఇ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి. రామారావు, సంబంధిత శాఖల అధికారులు, జాతీయ రహదారుల శాఖ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాదివాస్‌లో బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే (ప్రజాదివాస్) కార్యక్రమంలో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పలువురు 25 మంది బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా భూ వివాదాలు, కుటుంబ, వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలు, భార్యభర్తల సమస్యలపై వచ్చిన పలువురు బాధితులు తమ ఫిర్యాదులను పోలీస్ కమిషనర్‌కు అందజేశారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చట్టపరిధిలో తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు.

ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ సమస్యలు, ఆర్థిక వివాదాలు, భూ తగాదాల విషయంలో ఫిర్యాదుల స్వభావాన్ని బట్టి చట్టప్రకారం స్పందించాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో నిరక్ష ్యం వహించకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు.

ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం కలిగేలా అధికారులు పనిచేయాలని, ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకతతో పాటు బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

కేటీపీఎస్‌లో ఇంటి దొంగలపై విజిలెన్స్ విచారణ.?

ఉద్యోగాల పేరుతో ప్లాంట్ ఉద్యోగుల వసూళ్ల దందాపై సిఎండి సీరియస్

"వార్త" కథనాలపై ఆరా.!

ఖమ్మం క్రైమ్,కొత్తగూడెం ప్రభాతవార్త.



పవర్ ప్లాంట్ లో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను వంచి స్తున్న కొందరు కేటీపీఎస్ ఉద్యోగుల వ్యవహారంపై సంస్థ సీఎండీ సీరియస్ అయినట్లు తెలుస్తోంది. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని ఓ గ్రామానికి చెందిన ప్లాంట్ అటెండెంట్ కేటీపీఎస్ భూ నిర్వాసితుల వారసులకు ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ సుమారు 100 మందికి పైగా నిరుద్యోగులను వంచించి ఓ మైనార్టీ మహిళ, ఆమె భర్త, వారి బంధు వుల సహకారంతో కోట్ల రూపాయలు వసూళ్లు చేసి నాలుగేళ్లుగా అదిగో ఇదిగో అంటూ ఉద్యోగ నియామక పత్రాలు వచ్చేసాయి అంటూ మోసాలకు పాల్ప డుతున్న వైనంపై ఈనెల 12న "పాల్వంచ కేటీపీఎస్ లో ఉద్యోగాల పేరుతో ఘరానా మోసం " శీర్షికనం ప్రభాతవార్త కథనం ప్రచురించింది. దీంతో ఈ వ్యవహారంపై అటు పోలీసులు ఇటు విజిలెన్స్, ఇంటెలిజెన్స్ అధికారులు రంగంలోకి దిగి విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. కేవలం ఒకరిద్దరికి వచ్చిన ఉద్యోగాలను ఆశగా చూపిస్తూ పాల్వంచ కొత్తగూడెం ప్రాంతాల్లో అనేకమంది దళారీలు నిరుద్యోగులను నమ్మించి 100 కోట్ల మేర వసూళ్లకు పాల్పడినట్లు వెలుగులోకి వస్తున్నాయి. మరోపక్క కేటీపీఎస్ చీఫ్ ఇంజనీర్, సీఎండీలు ఈ ఘటనను సీరియస్ గా తీసుకున్నట్లు తెలుస్తోంది. కేటీపీఎస్ లో ఇంటి దొంగల భరతం పట్టేందుకు అంతర్గత విచారణ జరుగుతున్నట్లు సమాచారం. ప్రభాతవార్త వరుస కథనాలతో రోజురోజుకు బాధితుల చిట్టా పెరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో కొందరు దళారీలు సెటిల్ చేసుకుందామంటూ కొందరు నిరుద్యోగులను పెద్ద మనుషుల ద్వారా,కొందరు అడ్వకేట్ ల ద్వారా రాయబారాలు నడుపుతున్నట్లు సమాచారం అందింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఉద్యోగాల పేరుతో కోట్ల రూపాయలు వసూలు చేసిన ఇంటి దొంగలపై శాఖాపరమైన విచారణ తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

హరిహర నామస్మరణతో పులకించిన అభయ వెంకటేశ్వర స్వామి సన్నిధి

విష్ణు సహస్రనామం.. శివానందలహరి పారాయణంతో ఆధ్యాత్మిక పరిమళం

ఖమ్మం అర్బన్, నవంబర్ 16(ప్రభాత వార్త)



హరిహర నామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తి పారవశ్యం.. దైవ చింతన.. మంత్రో చ్ఛారణల మధ్య స్వయంభు శ్రీ అభయ వెంకటేశ్వరస్వామి దేవస్థానం సన్నిధిలో సోమవారం నిర్వహించిన పారాయణ కార్యక్రమం భక్తులను భక్తి భావంలో ముంచెత్తింది. ఈ సందర్భంగా శ్రీ విష్ణు సహస్రనామం, శివానందలహరి, సౌందర్యలహరి, శివ గేయా మృతం పారాయణం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నేలకొండపల్లికి చెందిన శ్రీమతి గండికోట వెంకటలక్షి ్మ ఆధ్వర్యంలో శ్రీ బాలా పరివారం భక్త బృందం ఈ పారాయణాన్ని ఆలపిం చింది. తెలుగు బుక్ ఆఫ్ అవార్డు గ్రహీతగా గుర్తింపు పొందిన వెంకటలక్షి ్మ నేతృత్వంలో సాగిన ఆధ్యాత్మిక గానామృతం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. విష్ణు సహస్రనామ పారా యణంతో శ్రీమహావిష్ణువు దివ్యనామాలు మార్మోగగా, శివాన ందలహరి, శివ గేయామృతంతో పరమశివుని తత్తం ప్రతిధ్వనించింది. సౌందర్యలహరి పారాయణంతో అమ్మవారి దివ్య వైభవం సాక్షాత్కరించిన అనుభూతి కలిగింది. హరి, హర, అమ్మ వారి నామస్మరణలు ఒకేచోట వినిపించడంతో ఆలయ ప్రాంగణం భక్తి రసామృతంలో తడిసిముద్దయింది. నిత్య జీవితంలోని ఒత్తిళ్లకు దూరంగా దైవ నామస్మరణలో గడిపిన ఈ సమయం భక్తులకు మానసిక ప్రశాంతతను, ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచింది. దేవాలయాలు కేవలం దర్శన స్థలాలే కాకుండా భక్తి, సంస్కృతి, ఆధ్యాత్మిక సంప్రదాయాలకు నిలయాలని ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అల్లిక అంజయ్య, ప్రధాన కార్యదర్శి బెల్లికొండలరావు, కోశాధికారి పల్లపు సత్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినతులు, దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి..

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్.

ఖమ్మం కలెక్టరేట్ నవంబర్ 16: (ప్రభాతవార్త)

ప్రజల నుంచి స్వీకరించిన వినతులు, దరఖాస్తులను జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

ఏదులాపురం మున్సిపాలిటీ ఎస్సీ కాలనీకి చెందిన పి. వెంకన్న తనకు వినికిడి సమస్య ఉందని, సదరం సర్టిఫికెట్ జారీ చేసి వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డీఆర్డీఓకు పంపిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కైకొండాయిగూడెం గ్రామానికి చెందిన ముస్లిం ప్రతినిధులు తమ గ్రామంలో 40 కుటుంబాలు నివసిస్తున్నాయని, అంత్యక్రియలు నిర్వహించేందుకు స్థలం లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. గ్రామంలోని సర్వే నంబర్ 223/ఏలో ఉన్న 3 ఎకరాల 3 గుంటల ప్రభుత్వ భూమిలో ఒక ఎకరం కబ్రస్థాన్ కోసం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. దీనిపై తహసీల్దార్‌కు పంపిస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన ఏ. మునయ్య తనకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ హౌసింగ్‌కు పంపిస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముదిగొండ మండలం బాణాపురం గ్రామానికి చెందిన వేముల వెంకటేష్ తన కుమారులకు ప్రైవేట్ పాఠశాలలో ఉచిత విద్య అందేలా ఫీ రీయింబర్స్‌మెంట్ వచ్చేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారులకు పంపిస్తూ పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సీహెచ్. రామమూర్తి, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ ఫోన్ మాయలో పడితే అంతే.

.సెల్ ఫోన్ లకు బానిసగా మారుతున్న జనం.
అటు మానసిక..ఇటు ఆరోగ్య సమస్యలు.
బ్రౌజింగ్‌తో గంటలకు గంటలు వృధా.
అతిగా వాడే పిల్లలపై తీవ్ర ప్రభావం.
తల్లిదండ్రులు అదుపు చేయాలంటున్న నిపుణులు.





ఏన్కూరు, నవంబర్ 16, ప్రభాతవార్త:

చిన్నపిల్లల దగ్గర నుంచి..వయసు పై బడిన వారి వరకు ఇప్పుడు అంత స్మార్ట్ ఫోన్ల మాయలో ఉన్నారు.ఒక్కసారి స్మార్ట్ మాయలో పడ్డారంటే ఇక బయటకు రావడమే కష్టమే.ఈ స్మార్ట్ ఫోన్ల వినియోగంతో..కొన్ని ఉపయోగాలు న్నాయేమో కానీ..బోలెడన్ని నష్టాలు కలుగుతున్నాయి.మనుషుల జీవితాల్లోకి స్మార్ట్ గా వచ్చి..డర్టీగా మారుస్తు న్నాయి.స్మార్ట్ ఫోన్లు..వాట్సప్ యాప్..ఫేస్ బుక్..ట్విట్టర్..ఇన్ స్ట్రాగ్రామ్..వల్ల ఎన్ని ఉపయోగాలు ఉన్నప్పటికీ కాస్త జాగ్రత్త పాటించకపోతే ఇబ్బందులు తప్పవు. స్టార్ట్ మాయ..స్మార్ట్ ఫోన్ మాయలో పడిపోయి నేటి యువత విలువైన సమయాన్ని వృధా చేస్తున్నారు.చదువుపై ఆసక్తి తగ్గించి స్మార్ట్ ఫోన్ లో రకరకాల యాప్ లను వాడుతూ..ఫోన్లకు వ్యసనంగా మారి చదువులో వెనకబడుతూ తమ భవి ష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చుకుంటున్నారు.గంటల తరబడి ఫోన్లో కబుర్లు..వాట్సాప్ లలో చాటింగ్.. ఫేస్ బుక్.. ట్విట్టర్..ఇన్ స్ట్రా గ్రామ్ లో పోస్టింగులు..ఇలా రోజులో ఎక్కువ సమయం యువత ఫోన్లతో కాలక్షేపం చేస్తుంది.తలెత్తే సమస్యలు..స్మార్ట్ ఫోన్లకు అతుక్కుపోతున్న పిల్లల్లో సృజనాత్మక శక్తి క్రమంగా క్షీణించడం..ఆలోచన శక్తి మందగించడం.. నేత్రా లు పొడి బారడం..చిన్న వయసులోనే దృష్టి లోపం..వీడియోలు చూస్తూ పరిమితికి మించి తినడం..వల్ల ఊబ కా యం..ఆటపాటలు..మానవ సంబంధాలకు దూరమవడం..చిన్న వయసులోనే మానసిక రుగ్మతల బారిన పడటం, ఒత్తిడి..భావోద్వేగాలపై నియంత్రణ కోల్పోవడం..హృద్రోగ సమస్యలకు గురవడం..డిజిటల్ అడిక్షన్ కు గురై చదు వులో వెనకబడటం..ఇలా పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.అతిగా ఫోన్ వాడితే..సెల్ ఫోన్లు..సెల్ ఫోన్ల టవర్లు సమాచారానికి సంబంధించిన సాంకేతాలను ఒకచోట నుంచి..మరోచోటికి పంపే క్రమ ములో శక్తివంతమైన సూక్ష్మతరంగాలను ఉపయోగిస్తాయి.ఎక్స్ రే లాగా ఈ తరంగాలు సైతం మన శరీరంలోకి చొ చ్చుకుపోతాయి.ఇలా శరీరంలో నుంచి ప్రయాణించ బడే ఈ సూక్ష్మ తరంగాలు మన శరీర కణాలలో కొన్ని అవాం ఛనీయమైన మార్పులను తీసుకువస్తాయని..అవి దీర్ఘకాలంలో మనకు ప్రమాదకరంగా పరిణమిస్తాయని శాస్త్రజ్ఞు లు అంటున్నారు.సెల్ ఫోన్ తరంగాలు పెద్దవారి మెదడుపై కంటే..చిన్న పిల్లల మెదడుపై మూడు రెట్లు ఎక్కువ ప్ర భావాన్ని చూపుతాయి అంటున్నారు.సెల్ ఫోన్ మాట్లాడేటప్పుడు ఎడమ చేవి ఎక్కువగా ఉపయోగించడం మంచి దని నిపుణులు సూచిస్తున్నారు.సెల్ ఫోన్ లో గంటల తరబడి మాట్లాడటం..మన ఆరోగ్యానికి మంచిది కాదని.. సాధ్యమైనంత వరకు సెల్ ఫోన్ లో కట్టే..కొట్టే..తెచ్చే..అన్న విధంగా మాట్లాడి సంభాషణలను ముగించడం ఉత్తమ మని అంటున్నారు.అస్తమానం అదే పనిగా స్మార్ట్ ఫోన్ల వాడకంతో మెడ నొప్పి..కళ్లు దెబ్బతిని చూపు మందగించ డం..చురుకుదనం తగ్గడం..మానసిక ఉల్లాసం లేకపోవడం..ఇలా పలు రకాల అనారోగ్య సమస్యలు వస్తాయని వై ద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.పిల్లలకు ఫోన్లు ఇవ్వొద్దు.. ఐదు సంవత్సరాల లోపు పిల్లలను స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉంచడం మంచిది.వారు మారం చేస్తుంటే పిల్లలను బు జ్జ గించే క్రమంలో ఫోన్ చూపించడం ఏ మాత్రం మంచిది కాదు.ఆ సమయంలో మనకు తెలియకుండానే మన పిల్ల లకు స్మార్ట్ ఫోన్ ను మనమే పరిచయం చేస్తున్నాము.ఇలా క్రమేనా ఫోన్ కి అలవాటు పడిన పిల్లలకు..ఫోన్ ఇవ్వ క పోతే వారు విపరీతమైన అక్రోశానికి గురై.. మానసికంగా విచలితం చెంది..వింతగా ప్రవర్తించడం..ఎదురు తిరగ డం..ఇంట్లోని విలువైన వస్తువులను పగలకొట్టడం ఇలా రకరకాలుగా ప్రవర్తిస్తుంటారు.

కుటుంబ సంపాదనతో ఆధారపడి వ్యక్తులకు ఇందిరమ్మ బీమా పథకం ఐదు లక్షల జీవిత భీ మా



కారేపల్లి నవంబర్ 16 ప్రభాతవార్త

కుటుంబ సంపాదనతో ఆధారపడి కుటుంబ సభ్యులకు ఇందిరమ్మ జీవిత బీమా పథకం కింద కుటుంబానికి ఐదు లక్షల రూపాయల జీవిత బీమా వర్తిస్తుందని రాబోజీ తండా గ్రామ సర్పంచ్ బాలు నాయక్ న పంచాయితీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్ అన్నారు మండల పరిధిలోని రావోజీ తండా పంచాయితీలు సోమవారం జీవిత బీమా పథకంపై విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేందుకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఈనెల 19తారీకు గురువారం నుండి ప్రారంభిస్తారని అన్నారు ఈ పథకానికి 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వ్యక్తులు అర్హులు అన్నారు..కుల మత ఆదాయంతో సంబంధం లేకుండా, కుటుంబ సంపాదనతో ఆధారపడి ఉన్నవాళ్లు కుటుంబ ఇందిరమ్మబీమా పథకానికి, అర్హులు అని తెలిపారు.. కుటుంబం మొత్తంలో, పురుషుడు లేదా మహిళ ఒకరికి మాత్రం కుటుంబ బీమా కల్పించడం జరుగుతుందని 5 లక్షల రూపాయల వరకు జీవితబీమా వర్తిస్తుంది. అన్నారు. ఇన్సూ రెన్స్ డబ్బులు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని. వయస్సు ఆధారు కార్డు ప్రమాణంగా పరిగణిస్తారని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు, అప్లికేషన్ తో పాటు రేషన్ కార్డు ఆధార్ కార్డు తప్పనిసరిగా జతపరచాల్సి ఉంటుందన్నారు. కుటుంబంలో ఎవరి పేరు మీద బీమా చేయాలన్నా నిర్ణయం మీ కుటుంబ సభ్యులదే, అన్నారు. నామిని కూడా మీ కుటుంబ సభ్యులలో ఎవరినైనా మీ ఇష్టంతో చేసుకోవచ్చు. బీమా ఎవరి పేరు మీద చేస్తున్నారో ఆ వ్యక్తి తప్పనిసరిగా బీమా అప్లికేషన్ పై సంతకం చేయాల్సి ఉంటుందన్నారు. మీ కుటుంబం లో వేరే వ్యక్తులు, బయట వారు సంతకం చేయకూడదని. నామిని వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. నామిని ఆధార్ కార్డు జతపరచడంతోపాటు బీమా చేసిన వ్యక్తి వచ్చి, పూర్తిచేసిన అప్లికేషన్, తో పాటు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, జిరాక్సులు ఫోన్ నెంబరు జతపరిచి, సంబంధిత సిబ్బంది చెప్పిన విధంగా, గ్రామపంచాయతీ కార్యాలయంలో, లేదా అంగన్వాడీ కేంద్రంలో ఇవ్వవలసి ఉంటుందన్నారు.. ఎక్కడ, ఏ, హ్యాబిటేషన్ వాళ్లు ఏ కేంద్రంలో ఇవ్వాలో సిబ్బంది, మళ్లీ,మైక్ ప్రచారం ద్వారా తెలియపరుస్తారన్నారు. కాబట్టి ఈ లోపులో దరఖాస్తులు చేసుకునేవాళ్లు రేషన్ కార్డు జిరాక్స్, అందరి ఆధార్ కార్డులు, జిరాక్స్ తీసుకొని, మీ దగ్గర, అందుబాటులో ఉంచుకొని, 19వ తారీఖు, సిబ్బంది తెలిపిన కేంద్రంలో, మీరు వచ్చి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు సజావుగా సాగాలంటే ఐక్యంగా పని చేయాలి : ఎమ్మెల్యే రాందాస్ నాయక్.

త్వరలో పార్టీలో చేరతాను.
తోటకూరి పిచ్చయ్య.



కారేపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త

అభివృద్ధి పనులు సజావుగా సాగాలంటే గ్రామాలలోరాజకీయాలకతీతంగా ఐక్యంగా కలిసి పని చేయాలని ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రావులు అన్నారు. సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు తోటకూర పిచ్చయ్య ఇంటికి సోమవారం తేనేటి విందుకు వచ్చినారు.ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ గ్రామాలలో ఎన్నికల సమయంలోనే రాజకీయాలు తర్వాత నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని, త్వరలో ఈ గేటు కారేపల్లి కి చెందిన సీనియర్ జిల్లా నాయకులు తోటకూరి పిచ్చయ్య కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కాబోతున్నారు, అందుకు గేట్ కారేపల్లి పార్టీ నాయకులు కార్యకర్తలు మండల నాయకులు కార్యకర్తలు ఆయన సహాయ సహకారాలు తీసుకొని పార్టీ అభివృద్ధికి గ్రామం మండల అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. త్వరలో చీమల వారి గుడెం వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేసి ఆ లిఫ్ట్ ద్వారా మాదారం, రేగులగూడెం, గేటుగారేపల్లి, క మలాపురం గ్రామాల పరిధిలో ఉన్నటువంటి అన్ని చెరువులకి నీటి సౌకర్యం కలుగుతుంది ఆ నీటితో రైతులు పంటలు పండించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ ప్రజా ప్రభుత్వం ప్రతి రైతు రాజు కావాలని ఆలోచనతో పనిచేస్తుంది అని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎవరు ఆరాటపడి గ్రామాలలో గొడవలు పెట్టుకోవద్దు . ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతర ప్రక్రియ అర్హులైన అందరికీ తప్పక ఇండ్లు వస్తాయి ఇంకా రెండు విడుదలలో ఇండ్లు వచ్చే అవకాశం ఉంది మూడు, నాలుగు విడతలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇస్తాము అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇచ్చి ప్రజా ప్రభుత్వం ఎన్నికల టైం లో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని ఆయన తెలిపారు. త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరుతాను తోటకూరి పిచ్చయ్య. ప్రజా ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను చూసి త్వరలో మండలంలో నా అనే వారి అందరిని సమీకరించి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవుతాను, ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ సహాయ సహకారాలు తీసుకొని మా గ్రామం, మండలం, పార్టీ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భానోత్ రామ్మూర్తి, గుడిపూడి తిరుమలరావు సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీలు పగడాల మంజుల, బానోతు దేవలనాయక్, మాలోత్ శకుంతల, సర్పంచులు పూసం ఎల్లయ్య, వీసం మోతి వీరస్వామి, భానోత్ హిరాలాల్, ఆంగోత్ మత్, నాయకులు అడ్డగోడ ఐలయ్య, పెద్ద బోయిన ఉమా శంకర్, ఎండి అనీఫ్, గూగుల్లోతు భీముడు, మాలోతు కిషోర్, కడియాల సుధాకర్, సాయిన్ని తిరపతయ్య ,జక్కుల కుమార్, గుడిపూడి నరసయ్య, భూక్య చిట్టిబాబు, గ్రామస్తులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కార్తీకమాసం మొదటి సోమవారం ఆలయాలలో విశేష పూజలు

కామేపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త :

కామేపల్లి లో కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా స్థానిక శ్రీ గురు హరిహర మందిరంలో శివునికి విశేష పూజలు జరిపారు.తెల్లవారుజాము నుండి భక్తులు ఆలయాని కి చేరుకొని దీపాలు వెలిగించి శివునికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పంచామృత అభిషేకాలు, విశేష పూజలు



నిర్వహించా రు.అదే విధంగా మండ లపరిధిలోని గ్రామాలలో వివిధ ఆలయాలలో భక్తులు దేవుని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ పూజా



కార్యక్రమంలో పూజారి రామకృష్ణ శాస్త్రి, భక్తులు పాల్గొన్నారు.

స్మార్ట్ ఫోన్ మాయలో పడితే అంతే.

.సెల్ ఫోన్ లకు బానిసగా మారుతున్న జనం.
అటు మానసిక..ఇటు ఆరోగ్య సమస్యలు.
బ్రౌజింగ్‌తో గంటలకు గంటలు వృధా.
అతిగా వాడే పిల్లలపై తీవ్ర ప్రభావం.
తల్లిదండ్రులు అదుపు చేయాలంటున్న నిపుణులు.





ఏన్కూరు, నవంబర్ 16, ప్రభాతవార్త:

చిన్నపిల్లల దగ్గర నుంచి..వయసు పై బడిన వారి వరకు ఇప్పుడు అంత స్మార్ట్ ఫోన్ల మాయలో ఉన్నారు.ఒక్కసారి స్మార్ట్ మాయలో పడ్డారంటే ఇక బయటకు రావడమే కష్టమే.ఈ స్మార్ట్ ఫోన్ల వినియోగంతో..కొన్ని ఉపయోగాలు న్నాయేమో కానీ..బోలెడన్ని నష్టాలు కలుగుతున్నాయి.మనుషుల జీవితాల్లోకి స్మార్ట్ గా వచ్చి..డర్టీగా మారుస్తు న్నాయి.స్మార్ట్ ఫోన్లు..వాట్సప్ యాప్..ఫేస్ బుక్..ట్విట్టర్..ఇన్ స్ట్రాగ్రామ్..వల్ల ఎన్ని ఉపయోగాలు ఉన్నప్పటికీ కాస్త జాగ్రత్త పాటించకపోతే ఇబ్బందులు తప్పవు. స్టార్ట్ మాయ..స్మార్ట్ ఫోన్ మాయలో పడిపోయి నేటి యువత విలువైన సమయాన్ని వృధా చేస్తున్నారు.చదువుపై ఆసక్తి తగ్గించి స్మార్ట్ ఫోన్ లో రకరకాల యాప్ లను వాడుతూ..ఫోన్లకు వ్యసనంగా మారి చదువులో వెనకబడుతూ తమ భవి ష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చుకుంటున్నారు.గంటల తరబడి ఫోన్లో కబుర్లు..వాట్సాప్ లలో చాటింగ్.. ఫేస్ బుక్.. ట్విట్టర్..ఇన్ స్ట్రా గ్రామ్ లో పోస్టింగులు..ఇలా రోజులో ఎక్కువ సమయం యువత ఫోన్లతో కాలక్షేపం చేస్తుంది.తలెత్తే సమస్యలు..స్మార్ట్ ఫోన్లకు అతుక్కుపోతున్న పిల్లల్లో సృజనాత్మక శక్తి క్రమంగా క్షీణించడం..ఆలోచన శక్తి మందగించడం.. నేత్రా లు పొడి బారడం..చిన్న వయసులోనే దృష్టి లోపం..వీడియోలు చూస్తూ పరిమితికి మించి తినడం..వల్ల ఊబ కా యం..ఆటపాటలు..మానవ సంబంధాలకు దూరమవడం..చిన్న వయసులోనే మానసిక రుగ్మతల బారిన పడటం, ఒత్తిడి..భావోద్వేగాలపై నియంత్రణ కోల్పోవడం..హృద్రోగ సమస్యలకు గురవడం..డిజిటల్ అడిక్షన్ కు గురై చదు వులో వెనకబడటం..ఇలా పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.అతిగా ఫోన్ వాడితే..సెల్ ఫోన్లు..సెల్ ఫోన్ల టవర్లు సమాచారానికి సంబంధించిన సాంకేతాలను ఒకచోట నుంచి..మరోచోటికి పంపే క్రమ ములో శక్తివంతమైన సూక్ష్మతరంగాలను ఉపయోగిస్తాయి.ఎక్స్ రే లాగా ఈ తరంగాలు సైతం మన శరీరంలోకి చొ చ్చుకుపోతాయి.ఇలా శరీరంలో నుంచి ప్రయాణించ బడే ఈ సూక్ష్మ తరంగాలు మన శరీర కణాలలో కొన్ని అవాం ఛనీయమైన మార్పులను తీసుకువస్తాయని..అవి దీర్ఘకాలంలో మనకు ప్రమాదకరంగా పరిణమిస్తాయని శాస్త్రజ్ఞు లు అంటున్నారు.సెల్ ఫోన్ తరంగాలు పెద్దవారి మెదడుపై కంటే..చిన్న పిల్లల మెదడుపై మూడు రెట్లు ఎక్కువ ప్ర భావాన్ని చూపుతాయి అంటున్నారు.సెల్ ఫోన్ మాట్లాడేటప్పుడు ఎడమ చేవి ఎక్కువగా ఉపయోగించడం మంచి దని నిపుణులు సూచిస్తున్నారు.సెల్ ఫోన్ లో గంటల తరబడి మాట్లాడటం..మన ఆరోగ్యానికి మంచిది కాదని.. సాధ్యమైనంత వరకు సెల్ ఫోన్ లో కట్టే..కొట్టే..తెచ్చే..అన్న విధంగా మాట్లాడి సంభాషణలను ముగించడం ఉత్తమ మని అంటున్నారు.అస్తమానం అదే పనిగా స్మార్ట్ ఫోన్ల వాడకంతో మెడ నొప్పి..కళ్లు దెబ్బతిని చూపు మందగించ డం..చురుకుదనం తగ్గడం..మానసిక ఉల్లాసం లేకపోవడం..ఇలా పలు రకాల అనారోగ్య సమస్యలు వస్తాయని వై ద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.పిల్లలకు ఫోన్లు ఇవ్వొద్దు.. ఐదు సంవత్సరాల లోపు పిల్లలను స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉంచడం మంచిది.వారు మారం చేస్తుంటే పిల్లలను బు జ్జ గించే క్రమంలో ఫోన్ చూపించడం ఏ మాత్రం మంచిది కాదు.ఆ సమయంలో మనకు తెలియకుండానే మన పిల్ల లకు స్మార్ట్ ఫోన్ ను మనమే పరిచయం చేస్తున్నాము.ఇలా క్రమేనా ఫోన్ కి అలవాటు పడిన పిల్లలకు..ఫోన్ ఇవ్వ క పోతే వారు విపరీతమైన అక్రోశానికి గురై.. మానసికంగా విచలితం చెంది..వింతగా ప్రవర్తించడం..ఎదురు తిరగ డం..ఇంట్లోని విలువైన వస్తువులను పగలకొట్టడం ఇలా రకరకాలుగా ప్రవర్తిస్తుంటారు.

కుటుంబ సంపాదనతో ఆధారపడి వ్యక్తులకు ఇందిరమ్మ బీమా పథకం ఐదు లక్షల జీవిత భీ మా



కారేపల్లి నవంబర్ 16 ప్రభాతవార్త

కుటుంబ సంపాదనతో ఆధారపడి కుటుంబ సభ్యులకు ఇందిరమ్మ జీవిత బీమా పథకం కింద కుటుంబానికి ఐదు లక్షల రూపాయల జీవిత బీమా వర్తిస్తుందని రాబోజి తండా గ్రామ సర్పంచ్ బాలు నాయక్ న పంచాయితీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్ అన్నారు మండల పరిధిలోని రావోజి తండా పంచాయితీలు సోమవారం జీవిత బీమా పథకంపై విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేందుకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఈనెల 19తారీకు గురువారం నుండి ప్రారంభిస్తారని అన్నారు ఈ పథకానికి 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వ్యక్తులు అర్హులు అన్నారు..కుల మత ఆదాయంతో సంబంధం లేకుండా, కుటుంబ సంపాదనతో ఆధారపడి ఉన్నవాళ్లు కుటుంబ ఇందిరమ్మబీమా పథకానికి, అర్హులు అని తెలిపారు.. కుటుంబం మొత్తంలో, పురుషుడు లేదా మహిళ ఒకరికి మాత్రం కుటుంబ బీమా కల్పించడం జరుగుతుందని 5 లక్షల రూపాయల వరకు జీవితబీమా వర్తిస్తుంది. అన్నారు. ఇన్సూ రెన్స్ డబ్బులు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని. వయస్సు ఆధారు కార్డు ప్రమాణంకంగా పరిగణిస్తారని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు, అప్లికేషన్ తో పాటు రేషన్ కార్డు ఆధార్ కార్డు తప్పనిసరిగా జతపరచాల్సి ఉంటుందన్నారు. కుటుంబంలో ఎవరి పేరు మీద బీమా చేయాలన్నా నిర్ణయం మీ కుటుంబ సభ్యులదే, అన్నారు. నామిని కూడా మీ కుటుంబ సభ్యులలో ఎవరినైనా మీ ఇష్టంతో చేసుకోవచ్చు. బీమా ఎవరి పేరు మీద చేస్తున్నారో ఆ వ్యక్తి తప్పనిసరిగా బీమా అప్లికేషన్ పై సంతకం చేయాల్సి ఉంటుందన్నారు. మీ కుటుంబం లో వేరే వ్యక్తులు, బయట వారు సంతకం చేయకూడదని. నామిని వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. నామిని ఆధార్ కార్డు జతపరచడంతోపాటు బీమా చేసిన వ్యక్తి వచ్చి, పూర్తిచేసిన అప్లికేషన్, తో పాటు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, జిరాక్సులు ఫోన్ నెంబరు జతపరిచి, సంబంధిత సిబ్బంది చెప్పిన విధంగా, గ్రామపంచాయతీ కార్యాలయంలో, లేదా అంగన్వాడీ కేంద్రంలో ఇవ్వవలసి ఉంటుందన్నారు.. ఎక్కడ, ఏ, హ్యాబిటేషన్ వాళ్లు ఏ కేంద్రంలో ఇవ్వాలో సిబ్బంది, మళ్లీ,మైక్ ప్రచారం ద్వారా తెలియపరుస్తారన్నారు. కాబట్టి ఈ లోపులో దరఖాస్తులు చేసుకునేవాళ్లు రేషన్ కార్డు జిరాక్స్, అందరి ఆధార్ కార్డులు, జిరాక్స్ తీసుకొని, మీ దగ్గర, అందుబాటులో ఉంచుకొని, 19వ తారీఖు, సిబ్బంది తెలిపిన కేంద్రంలో, మీరు వచ్చి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువత ఆశయ సాధనకు కృషి చేస్తా..

పట్టభద్రుల గళంగా, బీసీ బిడ్డల స్వరంగా నిలుస్తా..

ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్

కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త:

నిరుద్యోగ యువత, పట్టభద్రులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతానని వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ అన్నారు. తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆశీర్వాదంతో బహుజన బిడ్డగా తనకు అవకాశం కల్పించారని, పట్టభద్రులు ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి ఇస్మాయిల్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యా లయంలో విద్యార్థి ఉద్యమాల్లో పాల్గొని, ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని పీహెచ్‌డీ సాధించాన న్నారు. గతంలో ఉద్యమాల పేరుతో అధికారం లోకి వచ్చిన పార్టీలు విద్యార్థి ఉద్యమకారులను, నిరుద్యోగులను విస్మరించాయని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలతో ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగావకాశాలు తగ్గుతున్నాయని ఆరోపించారు. కొత్తగూడెం సింగరేణి ప్రాంతంలో డిగ్రీలు చదివిన యువత కాంట్రాక్టు కార్మికులుగా పనిచేయాల్సిన పరిస్థితి ఉందని, పోడు భూముల సమస్యలు కూడా పరిష్కారం కావడం లేదని పేర్కొన్నారు. వెలుగుమట్లలో విశారదన్ మహారాజ్‌తో కలిసి నిరసన దీక్ష చేసి 400 కుటుంబాలకు ఇంటి పట్టాల సాధనకు కృషి చేశామని గుర్తుచేశారు. గతంలో హామీలు ఇచ్చి గెలిచిన ప్రజాప్రతినిధుల మాదిరిగా కాకుండా, పట్టభద్రుల సమస్యలపై నిరంతరం అందుబాటులో ఉంటానని, తనకు అవకాశం కల్పించాలని శ్రీకాంత్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డి. వీరన్న, అనిత చౌదరి, ఎల్.కె. అశోక్ కుమార్, సముద్రాల క్రాంతి, చైతన్య, వాసం రామకృష్ణదొర, కోరం గణేష్ తదితరులు పాల్గొన్నారు.



ఖాళీ పోస్టులను అంతర్గత ఉద్యోగులతో భర్తీ చేయాలి..

రుద్రంపూర్, నవంబర్ 16 ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియాలో ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్లు, ఆఫీస్ సూపరింటెం డెంట్లు, పర్సనల్ ఆఫీస్ అసిస్టెంట్ పోస్టులను అర్హులైన అంతర్గత ఉద్యోగులతో భర్తీ చేయాలని ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కోరారు. ఈ మేరకు సింగరేణి కార్పొ రేట్ జీఎం (పర్సనల్) ఏ.జె.ఎం. మురళీధర రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా రజాక్ మాట్లాడుతూ కీలక పోస్టులు ఖాళీగా ఉండటంతో పరిపాలనా కార్యకలాపాలపై ప్రభా వం పడుతోందని, జూనియర్ అసిస్టెంట్లు అద నపు బాధ్యతలతో పని ఒత్తిడికి గురవుతున్నా రని తెలిపారు. అర్హులైన ఉద్యోగులకు ఏళ్ల తరబడి పదోన్నతులు అందడం లేదని పేర్కొ న్నారు. ఖాళీలను గుర్తించి అంతర్గత నోటిఫికేషన్ ద్వారా త్వరితగతిన భర్తీ చేయాలని కోరారు. దీనిపై జీఎం మురళీధరరావు సానుకూలంగా స్పందించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు రజాక్ తెలిపారు. ఈ విషయాన్ని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ దృష్టికి కూడా తీసుకెళ్తామని పేర్కొన్నారు.



బాలసభ సమస్యలకు తక్షణ పరిష్కారం..

సర్పంచ్ ఆదిలక్ష్మిపై గ్రామస్థులు హర్షం!

.. మునగ చెట్టు పురుగుల సమస్యకు చెక్ .

. పాఠశాల శుభ్రత, తాగునీటి ట్యాంకుల పరిశుభ్రతకు చర్యలు

ములకలపల్లి, నవంబర్ 16 (ప్రభాతవార్త):

బాలసభలో విద్యార్థులు ప్రస్తావించిన సమస్యలపై మూకమామిడి సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి తక్షణమే స్పందించారు. సోమవారం మండలంలోని మూకమామిడి ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలోని మునగ చెట్టుకు పురుగులు పట్టి విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని తెలుసుకుని పంచాయతీ సిబ్బందితో కొమ్మలను తొలగించారు. పాఠశాల పరిసరాల్లోని పిచ్చిమొక్కలను తొలగించి ఆవరణను శుభ్రం చేయించారు. విద్యార్థులు తాగే మంచినీటి ట్యాంకులను శుభ్రపరిచి, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ బాలసభలో పిల్లలు చెప్పిన సమస్యలను పరిష్కరించడమే నిజమైన బాలసభ లక్ష్యయమని అన్నారు. విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం, సురక్షితమైన తాగునీరు, నాణ్యమైన భోజనం అందించడం తమ బాధ్యతని పేర్కొన్నారు. పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించడంపై విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దోమల అరుణ్ కుమార్, ఉపాధ్యాయుడు బి. శ్రీను, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మరణించిన ఉపాధ్యాయురాలి కుటుంబానికి రూ.6 లక్షల ఆర్థిక సాయం

టీఎస్‌యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ పథకం ద్వారా చెక్కు అందజేత

ములకలపల్లి, నవంబర్ 16 (ప్రభాతవార్త):



అనారోగ్యంతో మృతి చెందిన ఉపాధ్యాయురాలి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) కుటుంబ సంక్షేమ నిధి నుంచి రూ.6 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. జీపీఎస్ మంగపేటలో ఎస్జీటీగా పనిచేసిన ఎం. కోటమ్మ కుటుంబ సంక్షేమ పథకంలో సభ్యురాలిగా ఉండగా అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆదివారం ఆమె స్వగృహం వద్ద జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు ఆమె భర్త రామభద్రయ్యకు రూ.6 లక్షల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో టీఎస్‌యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ పథకాన్ని నిర్వహిస్తోందన్నారు. ఇప్పటివరకు వివిధ కారణాలతో మృతి చెందిన 70 మంది ఉపాధ్యాయుల కుటుంబాలకు రూ.4.20 కోట్ల ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. ఈ పథకం టీఎస్‌యూటీఎఫ్ సభ్యులైన ఉపాధ్యాయులకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ డి. దాసు, జిల్లా కార్యదర్శి ఎస్‌కే యాకూబ్ పాషా, మండల అధ్యక్షుడు బి. లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎం. కిషోర్, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ డి. కోట్యా, కోశాధికారి కె. శ్రీరామ్, సహాధ్యక్షులు కె. సంతోష్ కుమార్, పి. జానకీదేవి, కార్యదర్శులు కె. మల్లయ్య, కె. వెంకటేశ్వర్లు, కె. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేటీపీఎస్ ఎనిమిదో దశ ఏర్పాటుకు మంత్రులకు వినతి

పాల్వంచ టౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త:



కేటీపీఎస్ ఎనిమిదో దశలో భాగంగా 800!!2 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని పాల్వంచలో ఏర్పాటు చేయాలని కోరుతూ సాధన కమిటీ సభ్యులు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆదివారం ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని, సోమవారం దమ్మపేట మండలం గండుగులపల్లిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి ప్లాంట్ ఏర్పాటుపై విజ్ఞప్తి చేశారు. విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన భూమి, నీరు, బొగ్గు, ఇతర ముడిసరుకులు పాల్వంచలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. గతంలో పాల్వంచ నుంచి ఉత్పత్తి అయిన విద్యుత్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అవసరాలకు తోడ్పడిందని గుర్తుచేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పాల్వంచలో కొత్త విద్యుత్ కర్మాగారం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

23 డివిజన్ లో చేయూత పథకం అర్హత పత్రాలను అందజేసిన సయ్యద్ మహిముద్.

ఖమ్మం టౌన్ నవంబర్ 16. (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయ సాధనలో భాగంగా జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరావు సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చేయూత పథకం క్రింద వితంతు, వికలాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు తల సేమియా వ్యాధిగ్రస్తుల ఒంటరి మహిళలకు అర్హులైన లబ్ధిదారులకు అర్హత పత్రాలని సోమవారం నాడు 23వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ మహిముద్ ఆధ్వర్యంలో, వైస్ ప్రెసిడెంట్ ఖాదర్ బాబా సయ్యద్ మేహరాజుద్దీన్ అర్హత కలిగిన అభ్యర్థులకు పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జ్యోతి శేఖర్, అర్చన డివిజన్ కాంగ్రెస్ నాయకులు అనేక మంది పాల్గొన్నారు .

రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వాలి

లేదంటే రెండు ఎమ్మెల్సీలు ఓడగొట్టాలి

నిరుద్యోగ యువతకు కరెంట్ అఫైర్స్ బిట్స్ పుస్తకాల పంపిణీ

యూత్ డిక్లరేషన్ హామీలు అమలు చేయాలి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి

కొత్తగూడెం టౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త:



నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని, రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కొత్తగూడెం గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, నిరుద్యోగ యువతకు కరెంట్ అఫైర్స్ బిట్స్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, మెగా డీఎస్సీ ప్రకటించాలని కోరారు. పోలీస్ నియామకాల్లో లాంగ్ జంప్ నిబంధనలను పునఃసమీక్షించాలని, గ్రూప్1, డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల సమస్యలపై బీఆర్ఎస్ న్యాయపోరాటం కూడా చేసిందని, విద్యార్థుల ఆశయాలకు అండగా ఉంటూ వారి తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని తెలిపారు. ఉద్యోగాల హామీలను అమలు చేయని ప్రభుత్వానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన సమాధానం చెప్పాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ సీతామహాలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు సంకుబాపన అనుదీప్, కొట్టి వెంకటేశ్వరరావు, ముఖ్యుల రాజేష్, వేల్పుల దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కాంగ్రెసు పార్టీ సామాజిక భద్రత కల్పిస్తోంది

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

పింఛన్దారులకు మంజూరు పత్రాలు అందజేత

వేదికపై సంతోషం వ్యక్తం చేసిన లబ్ధిదారులు

అన్నపురెడ్డిపల్లి,నవంబర్ 16(ప్రభాతవార్త):



చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం. అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో సోమవారం జరిగింది. అణగారిన వర్గాలకు చెందిన వితంతువులు దివ్యాంగులు ఒంటరి మహిళలకు ప్రభుత్వం నెలవారి ఆర్థిక సహాయం అందించి.సామాజిక భద్రతను కల్పించే చేయూత పెన్షన్ల సంక్షేమ పథకం కార్యక్రమంకు ముఖ్యఅతిథులుగా అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ. కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళ అధ్యక్షురాలు పొదిలి జ్యోతి విచ్చేశారు. కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి మండలంలో లబ్ధిదారులైన 94 మంది వికలాంగులు.41 మంది ఒంటరి మహిళలు. అవివాహిత స్త్రీలు ఏడుగురికి. కల్లుగీత కార్మికులు ఆరుగురికి.196 మంది వితంతువులకు... ప్రభుత్వం మంజూరు చేసిన 344 పింఛన్ల పత్రాలను నాయకులుతో కలిసి ఎమ్మెల్యే ఆదినారాయణ అందజేశారు.ప్రభుత్వ అధికారులు నిర్వహించిన పించన్ల కార్యక్రమంలో మండలంలోని వది గ్రామపంచాయతీల సర్పంచ్లు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. క్షేత్రస్థాయిలో పథకం దరఖాస్తుల పరిశీలన ప్రక్రియలో ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు వారి అనుభవాలను తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల నాయకులు ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వ్యాఖ్యానించారు. కోందరు నూతన పింఛన్లుదారులు వారి సంతోషంను వ్యక్తం చేసి. ప్రభుత్వంకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు పింఛన్లు పొందేందుకు కృషి చేసిన స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రసంగిస్తూ...

అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు. మండల కేంద్రంకు సెంటర్ లైటింగు మంజూరు చేసిందని. నిరుపేదలకు సన్నబియ్యం ఇస్తూ కొత్త రేషన్ కార్డులు అందజేసిందాన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా ఉచిత కరెంటు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని పేర్కొన్నారు. సిఎంఆర్ఎఫ్ ద్వారా నిరుపేదలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని హితవుపలికారు. నిరుపేదలు వికలాంగులపై ప్రత్యేక దృష్టి సారించి సహాయ సహకారాలు అందిస్తున్నామని. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని స్పష్టం చేశారు. అబ్బుగూడెం గ్రామానికి చెందిన వికలాంగుడు వెంకటేశ్వర్లు వినతితో ఇందిరమ్మ జయంతి రోజున ట్రై సైకిల్ అందిస్తామని. ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రజలు సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందుతూ కాంగ్రెస్ పార్టీని మరువక ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వానికి ప్రజలు దీవెనలు ఉండాలని అభిక్షి ంచారు.

కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పొదిలి జ్యోతి:

కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా అధ్యక్షురాలు పొదిలి జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ కాగ్రెస్ పార్టీ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు. ప్రజలు పొందుతున్న ప్రయోజనాలపై విస్తృతంగా వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీల సర్పంచులు లకావత్ లక్షి ్మ,కొండ్రు సృజన, కిసరి కృష్ణయ్య, ధారబోయిన నరసమ్మ,,కారం శివ, కురం రాములు,పోతిని నీల, సున్నం నాగభూషణం, సున్నం సంఘవి, వాడే వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీనాయకులు వేముల రమణ,వనామా గాంధీ,బాణోత్ భీముడు,పర్సా వెంకటేశ్వరరావు, తహశీల్దార్!!!స్వర్ణ, ఎంఈఓ ఉండేటి ఆనంద్,ఎంపిడిఓ రాజేశ్వరి,ఎంపిఓ ఇబ్రహీం, ఏపీవో ప్రమీళ, గ్రామపంచాయతీ సెక్రటరీలు, మండల పరిషత్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పించన్దారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి స్కేటింగ్ కు స్మార్ట్ కిడ్జ్ విద్యార్థిని ఎంపిక

ఇద్దరు విద్యార్థులకు రాష్ట్రస్థాయి మెడల్స్

చిన్నారులను అభినందించిన పాఠశాల

కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య

ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 16 ప్రభాత వార్త :

వచ్చేనెల 5వ తేదీన బెంగుళూరులో జరిగే జాతీయస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు స్మార్ట్ కిడ్జ్ విద్యార్థిని పసుపులేటి వీక్ష ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య తెలిపారు. ఈనెల 13వ తేదీన హైదరాబాద్లో జరిగిన రాష్ట్ర స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలలో పాఠశాలకు చెందిన పసుపులేటి వీక్ష సిల్వర్ మెడల్, బ్రాంజ్ మెడల్ గెల్చుకోగా మరో విద్యార్థిని పసుపులేటి శ్రీనిక బ్రాంజ్ మెడల్ గెల్చుకున్నారు. రాష్ట్రస్థాయిలో బ్రాంజ్,సిల్వర్ మెడల్స్ గెలుచుకున్న పసుపులేటి వీక్షను జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపిక చేశారు. జాతీయ స్థాయికి ఎంపికైన, రాష్ట్రస్థాయి స్కేటింగ్లో ప్రతిభ కనబరిచిన పసుపులేటి వీక్ష, పసుపులేటి శ్రీనికలను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య సోమవారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులను చదువుతోపాటు క్రీడా,సాంస్కృతిక విషయాలలో తీర్చిదిద్దడం వల్లనే జాతీయస్థాయిలో పాఠశాల ఖ్యాతిని ఇనుమడింప చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.